


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## అనుబంధాల సంపద పెంచుకుందాం

కనుమ శుభాకాంక్షలతో సీఎం చంద్రబాబు పిలుపు

వివరాలు 2లో..



## నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్




- ఐఎన్ఎస్ నీలగిరి, ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ కూడా
- జాతికి అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- నౌకాదళానికి సరికొత్త బలమంటూ వ్యాఖ్య

10



# 'సుప్రీం'లో చంద్రబాబుకు ఊరట!

2లో

- గత ప్రభుత్వ బెయిల్ రద్దు పిటీషన్ కొట్టివేత
- అవసరం మేరకు విచారణకు సహకరించాలని బాబుకు సూచన
- కేసులో మూడో వ్యక్తి జోక్యంపై సుప్రీం ఆగ్రహం
- తప్పుడు కేసుతో తలదించుకోవాల్సి వచ్చిన వైసీపీ

### మాట నిలుపుకున్న లోకేష్

- కువైట్‌లో చిక్కుకున్న మహిళకు సాయం
- క్షేమంగా స్వస్థలానికి వరగంటి సుగుణ

2

### నారావారిపల్లెలో ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలు

- ఆవిష్కరించిన చంద్రబాబు, భువనేశ్వరి
- పాల్గొన్న నారా, నందమూరి కుటుంబాలు



6

### మంగళగిరిపై మమకారం!

- సతీమణి బ్రాహ్మణికి చేనేత చీర
- పండుగ వేళ లోకేష్ స్పెషల్ గిఫ్ట్



6

## బూత్ స్థాయి నుంచి పార్టీ పునర్నిర్మాణం



- నాయకులు, పార్టీ శ్రేణులు బాధ్యతగా మెలగాలి
- ఫీడ్ బ్యాక్‌తో కష్టపడిన వారికి గుర్తింపునిస్తాం
- ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర కొత్త కార్యక్రమం
- క్షేత్రస్థాయిలో అందరూ భాగస్వాములు కావాలి
- నెలాఖరు నాటికి నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ
- రెడ్ బుక్‌ను మర్చిపోలేదు.. దాని పని దానిదే
- ప్రత్యర్థులపై కక్షసాధింపు మన విధానం కాదు
- చంద్రగిరి నేతలు, కార్యకర్తల సమావేశంలో లోకేష్

4

*చంద్రగిరి నేతలు, కార్యకర్తలకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. నా చుట్టూ తిరగడం వల్ల పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయి. నాయకుల పని తీరుపై వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తాం.. పార్టీ కోసం అధిక సమ యం కేటాయిస్తా. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రెడ్‌బుక్ తన పని తాను చేసుకుపోతుందన్న లోకేష్ ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. నెలాఖరుకు నామినేటెడ్ పోస్టు లన్నీ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలో పంచాయితీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు.*

## పండుగ వేళా.. ప్రజాదర్బార్

5

సమస్యల పరిష్కారంపైనే లోకేష్ దృష్టి - నారావారిపల్లెలో ప్రజల నుంచి అర్జీలు

### ప్రజాహితమే పరమావధి



- వెల్త్, హెల్త్, హ్యాపీ దిశగా స్వర్ణాంధ్ర విజన్
- పీ 4 విధానంతో రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు
- ఈనెల 18న నుంచి వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభం
- కార్యాలయాల చుట్టూ తిరక్కుండా సర్టిఫికెట్లు జారీ
- పండుగ వేళ గత ప్రభుత్వ బకాయిలు చెల్లించాం
- మంచి చేస్తున్నా దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు
- వారికి ప్రజలే సమాధానం చెబుతారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు

3

చైతన్యరథం

# ‘సుప్రీం’లో చంద్రబాబుకు ఊరట!

- గత ప్రభుత్వ బెయిల్ రద్దు పిటీషన్ కొట్టివేత
- అవసరం మేరకు విచారణకు సహకరించాలని బాబుకు సూచన
- కేసులో మూడో వ్యక్తి జోక్యంపై సుప్రీం ఆగ్రహం
- తప్పుడు కేసుతో తలదించుకోవాల్సి వచ్చిన వైసీపీ



ఢిల్లీ: సుప్రీంకోర్టులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు వెల్లడించారు. ఛార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం పేర్కొంది. గత ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అవసరమైన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు సూచించింది. 2023 నవంబరులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఇంటర్ లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక విలేకరి బాల గంగాధర్ తిలక్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరెవరు..? మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్న అర్హత ఏంటి..? అని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి ఎందుకు ఉంటారని ధర్మాసనం నిలదీసింది. వ్యాజ్యంలో సంబంధం లేని వ్యక్తులు తల దూర్చడానికి వీల్లేదని సుప్రీం కోర్టు నిర్ద్వందంగా తోసిపుచ్చింది. ఇది రాష్ట్రానికి అక్రమ కేసులో అన్యాయంగా ఇరికించబడిన వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన విషయంగా పేర్కొంది. ఈ కేసుతో మీకేం సంబంధమని వ్యాజ్యం దాఖలు చేసిన వారిని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. ప్రభుత్వ అధినేత అయి కూడా కేసులో ముద్దాయిగావున్న వ్యక్తి తన పలుకుబడిని ఉపయోగించి కేసును ఉపసంహరించే ప్రయత్నం చేయటం లేదు కదా అని పిటిషనర్‌ను సుప్రీం కోర్టు సూటిగా ప్రశ్నించింది. సంబంధంలేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని జస్టిస్ బేలా త్రివేది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇంకోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని విలేకరిని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఇంటర్ లొకేటరీ అప్లికేషన్‌ను డిస్మిస్ చేసింది.

కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సీనియర్ లాయర్లను నియమించినా.. సుప్రీంకోర్టులో వైసీపీ భంగపాటుకు గురైందని టీడీపీ వర్గాలు వ్యాఖ్యానించాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుపై హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు వెళ్లి వైసీపీ భంగపడిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఛార్జిషీటు ఫైల్ అయ్యి.. టెక్నికల్ గ్రౌండ్స్‌లో రిటర్న్లై, బెయిల్ కూడా వచ్చి ఏడాదిన్నర దాటింది. అందుకే కేసును వినడానికి కూడా సుప్రీం ధర్మాసనం ఇష్టపడలేదని అంటున్నారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టడమే కాకుండా, అక్రమ కేసులో బెయిల్ రద్దుకు కూడా తెగించిన వైసీపీ అనుకూల నేతల కుట్రలను సుప్రీం కోర్టు చిత్తుచేసిందన్న వాదన వినిపిస్తోంది. స్కిల్ కేసులో అత్యున్నత న్యాయస్థానం ముందు వైసీపీ నవ్వులపాలైంది.

## మాట నిలుపుకున్న లోకేష్


- కువైట్‌లో చిక్కుకున్న మహిళకు సాయం
- క్షేమంగా స్వస్థలానికి వరగంటి సుగుణ




అమరావతి(చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఏజెంట్ చేతిలో మోసపోయి కువైట్‌లో చిక్కుకున్న మహిళను రక్షించి క్షేమంగా స్వస్థలానికి చేర్చారు. జీవనోపాధి కోసం తిరుపతి రూరల్ మండలం కుంట్ర పాకం గ్రామానికి చెందిన వరగంటి సుగుణ కువైట్ వెళ్లారు. అయితే అక్కడకు వెళ్లిన తర్వాత అనేక ఇబ్బందులు పడుతున్నానని,ఏజెంట్ మోసం చేశారని ఎక్స్ వేదికగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అనారోగ్యం బారినపడిన తాను తిండిలేక అల్లాడుతున్నానని, ఎలాగైనా రక్షించి స్వస్థలానికి చేర్చాలని వీడియో ద్వారా మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన లోకేష్ తన టీం ద్వారా ఆమెను క్షేమంగా రాష్ట్రానికి తీసుకువచ్చి కుటుంబసభ్యుల వద్దకు చేర్చారు. సాయం అడిగిన వెంటనే స్పందించి అండగా నిలిచిన లోకేష్‌కు సుగుణ, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అనుబంధాల సంపద పెంచుకుందాం

### కనుమ శుభాకాంక్షలతో సీఎం చంద్రబాబు పిలుపు



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ‘ఎక్స్’ వేదికగా పోస్టుపెట్టారు. కమ్మని విందుల కనుమ పండుగ అందరి కుటుంబాలలో సంతోషం నింపాలని ఆకాంక్షించారు. రైతుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసు కొన్న పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని ఈ పర్వదినం మనకు బోధిస్తుందన్నారు. కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనదని పేర్కొన్నారు. ఆ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు వివరించారు.

**కనుమ.. అన్ని ప్రయత్నాల్లో విజయాన్ని తీసుకురావాలి: లోకేశ్**

తెలుగు ప్రజలకు ఏపీ మంత్రి లోకేశ్ కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ అన్నదాతలకు అత్యంత ప్రీతిపాత్రమైందని చెప్పారు. “రైతన్నలు ఏడాది పొడవునా తమ కష్టంలో పాలుపంచుకునే పశువులను పూజించే పర్వదినమన్నారు. అన్నదాతల ఇళ్లు ధాన్యరాశులతో నిండుగా, పాడిపంటలతో పచ్చగా.. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కనుమ.. అన్ని ప్రయత్నాల్లో విజయాన్ని, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా” అని లోకేశ్ ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు.

## వైసీపీ ఎగ్గొట్టింది.. కూటమి కానుక ఇచ్చింది

### బకాయిల విడుదలపై మంత్రి నిమ్మల వ్యాఖ్య

### ‘మినీ గోకులం’ పునరుద్ధరణ..

పాలకొల్లు (చైతన్య రథం): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రూ.75 లక్షలతో నిర్మించిన రోడ్లు, గోకులం షెడ్డును మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాడిరైతులను ప్రోత్సహించేందుకు ‘మినీ గోకులం’ పునరుద్ధరించినట్టు చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం పాడి పరిశ్రమకు తూట్లు పొడిచిందని విమర్శించారు. రూ.14లక్షల కోట్లు అప్పు ఉన్నా.. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బిల్లులను సంక్రాంతి కానుకగా చంద్రబాబు విడుదల చేశారని గుర్తు చేశారు. బకాయిల విడుదలతో




కూటమి ప్రభుత్వం ‘ఫ్రెండ్లీ గవర్నమెంట్’ అని నిరూపితమైందన్నారు.

## పండగపైన విషంగక్కుతారా?

- వైసీపీవి అబద్ధాలు, అక్కసు మాటలు
- ధ్వజమెత్తిన విద్యుత్ మంత్రి గొట్టిపాటి
- రూ.6.7వేల కోట్ల బకాయిలు చెల్లింపులు
- సంక్రాంతి ఉత్సాహంగా సాగిందంటూ వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా వైకాపా నేతల తీరు ఏమాత్రం మారడం లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సంక్రాంతి కళలేదంటూ వైకాపా నేతలు చేస్తున్న దుష్ప్రచారం దుర్మార్గమని మండిపడ్డారు. వైకాపా నాయకులు.. అసత్య ప్రచారాలకు పండుగలను కూడా వదలడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా పొరుగు రాష్ట్రాలు, దేశవిదేశాల్లో స్థిరపడిన తెలుగువారు సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చారని మంత్రి స్పష్టం చేశారు. గతేడాది గుంతల రహదారులతో ఇబ్బంది పడ్డవారంతా ఈసారి సాఫీగా ప్రయాణించి స్వగ్రామాలకు చేరుకున్నారన్నారు. “కూటమి ప్రభుత్వం దాదాపు రూ.850 కోట్లతో గత ఆరు నెలల్లో రహదారులను బాగు చేయించింది. సమగ్ర నీటి వినియోగంతో ఈసారి పంటలు బాగా పండాయి. పెండింగ్ బకాయిలతోపాటు 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించటంతో రైతులు సంతోషంతో పండుగ చేసుకుంటున్నారు. గత ప్రభుత్వం వివిధ వర్గాలకు పెండింగ్‌లో పెట్టిన రూ.6,700 కోట్ల బకాయిల



విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలపడంతో సంతోషంగా పండుగ జరుపుకొంటున్నారు. ప్రజల సంతోషాన్ని చూసి ఓర్వలేక వైకాపా నేతలు దుష్ప్రచారం మొదలుపెట్టారు. ప్రజలు సంతోషంగా ఉండేలా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం” అని మంత్రి తెలిపారు.

చైతన్యరథం

# వ్యక్తి.. కుటుంబం.. సమాజం

- ప్రజాహితమే ధ్యేయంగా స్వర్ణాంధ్ర విజన్ 2047
- వెల్త్, హెల్త్, హ్యాపీ దిశగా నిబద్ధతతో ముందుకు
- పీ 4 విధానంతో రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు
- ప్రజల ఆదాయం పెంచేలా ప్రణాళిక రూపొందిస్తాం
- ప్రధాని అభివృద్ధి పనుల ప్రారంభం ఒక చరిత్ర
- ఇది మంచి ప్రభుత్వమని ప్రజలే చెబుతున్నారు
- ఈనెల 18న నుంచి వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభం
- ఇక ఇంటి నుంచే సర్టిఫికెట్లు పొందేలా చర్యలు
- పండుగ కానుకగా గత ప్రభుత్వ బకాయిలు
- మంచి చేస్తున్నా దుష్ప్రచారం చేస్తున్నారు
- వారికి ప్రజలే సమాధానం చెబుతారు
- నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు

చంద్రగిరి(చైతన్యరథం): నారావారిపల్లి గ్రామ పంచాయతీ స్వర్ణ నారావారిపల్లె విజన్‌లో భాగంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్ది అభివృద్ధిచేసే కార్యక్రమంలో భాగంగా మూడు సచివాలయాల పరిధిలోని గ్రామస్తులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి పర్వ దినాన ముఖాముఖి నిర్వహించి వారి సూచనలు, సలహాలు స్వీకరించారు. నారావా రిపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి దిశా నిర్దేశం చేశారు.

## స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం కావాలి

ప్రజలు సంక్రాంతి పండుగ జరుపుకోవడానికివారి సొంత గ్రామాలకు వచ్చారు. ఇది మంచి సంప్రదాయం. ప్రతిఇల్లు,గ్రామం ఆనందంగా ఉండాలనే లక్ష్యం తో స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 తయారు చేశాం. గతంలో నేను విజన్ 2020 ద్వారా చేపట్టిన చర్యలే దేశంలోనే అత్యధిక ఆదాయంపొందే విధంగా తెలంగాణా రాష్ట్రం తయారైంది. ప్రపంచం మొత్తంలో కూడా తెలుగు వాళ్లు ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే వారుగా ఎదుగుతున్నారు. అలాగే ప్రపంచం మొత్తంలో తెలుగువారు గొప్ప ఎంటర్‌ప్రెన్యూర్‌కు చిరునామాగా మారుతున్నారు అంటే గతంలో నేను చేసిన విజన్, అడ్వాన్స్ టెక్నాలజీలను ఉపయోగించడం, వెల్త్, హెల్త్, హ్యాపీ సొసైటీ కోసం స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 తయారు చేశాం. అందుకోసం ప్రభుత్వం పనిచేస్తోంది. వ్యక్తి ఆనందంగా ఉండాలి, కుటుంబం ఆనందంగా ఉండాలి, సమాజం కూడా ఆనందంగా ఉండాలి. అన్నివర్గాలను అభివృద్ధి పరచేందుకు సూపర్ 6 పథకాలు అమలు చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో రూ.4 వేలు, రూ.6వేలు, రూ.10వేలు, రూ.15వేలకు సామాజిక భద్రత పెన్షన్లను పెంచి ఇస్తున్నాం. నెలకు 64లక్షల పెన్షన్లు ఇస్తున్నాం. 33వేల కోట్లు సంవత్సరానికి ఖర్చు చేస్తున్నాం.ప్రతినెలా మొదటి తేది నాడు పెన్షన్ ఇస్తున్నట్లు చెప్పారు.

## పండుగ కానుకగా బకాయిల విడుదల

పండుగ కానుకగా ఉద్యోగులు, పోలీసులు, చిన్న కాంట్రాక్టర్‌లకు ఎప్పుడు నుంచో పెండింగ్‌లో పలు అంశాలకు సంబంధించిన రూ.6700 కోట్లు విడుదల చేశాం. కేసరి మొన్న ఇచ్చింది దాంట్లో పోలవరం నిర్వాసితులకు ఏడు సంవత్సరాల నుంచి పెండింగ్ ఉన్న రూ.996 కోట్లు ఇచ్చాం. రూ.125 కోట్లు సీఎం రిలీఫ్ కింద విడుదల చేశాం. 4,56,000 మందికి సంబంధించిన ధాన్యం కొనుగోలు పెండింగ్ బకాయిలు ధాన్యంకొనుగోలుచేసిన 24గంటలలో రూ.6,655 కోట్లు విడుదల చేశాం. పాత బకాయిలు రూ.1600 కోట్లు ఉంటే వాటిని కూడా విడుదల చేశాం.

## నిబద్ధతతో పనిచేస్తున్నాం

ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా రూ.2.8 లక్షల కోట్లతో పలు అభివృద్ధి పనుల కు ఫౌండేషన్, ప్రారంభోత్సవాలు మన రాష్ట్రంలో ఒక చరిత్ర. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వా మ్యంతో ప్రజలకు మంచిగా అన్ని రంగాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నాం.పేద వాళ్లు పేద వాళ్లుగా ఉండకూడదనే ఉద్దేశంతో పీ4 పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్ విధానం తీసుకుని వస్తున్నాం. అభివృద్ధి చెందిన వాళ్లు తమ తోటి ప్రజలు కూడా అభివృద్ధి అయ్యేలా తమ పూర్తి సహకారం అందించాలి.అప్పుడు అందరూ ఆనందంగా ఉంటారు.



సమాజం బాగుంటుంది. దాని కోసం నేను పనిచేస్తున్నట్లు చెప్పారు.

## నారావారిపల్లె రూపురేఖలు మారుస్తా

రాష్ట్రంలో పలు ప్రాంతాలను ఆదర్శవంతమైన ప్రాంతాలుగా చేస్తున్నాం. కుప్పం, నారావారిపల్లి 3 సచివాలయాలు ఒక పైలెట్ ప్రాజెక్టుగా చేసుకుని ప్రభుత్వం అందించే కార్యక్రమాలను అమలు చేసి వీరి జీవన ప్రమాణాలు మార్చే విధంగా పనిచేసే విధంగా ప్రణాళిక చేస్తున్నాం. ఈ ప్రాంతంలో 33 హేబిటేషన్లు ఉన్నాయి. 2560 ఇల్లు, 5200 జనాభా ఉన్నారు. ఇరిగేషన్ హంద్రీ నీవా నీరు కల్లూరు, మంగళంపేట నుంచి మూల పల్లికి తీసుకునివస్తాం. కణితిమడుగు వాగుకు అక్కడి నుంచి కళ్యాణి డ్యాంకు, కొటాల వరకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం. ఇక్కడ ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్‌కు సూచించా. ఇక్కడ మొదటి జనరేషన్ వారు ఉండగా మిగిలిన వారు విదేశాలకు వెళ్లిపోయారు. తిరుపతి జిల్లాలో శ్రీసిటీ పారిశ్రామిక వాడలో సుమారు 250 నుంచి 300 పరిశ్రమలు ఉన్నాయి. అందులో 60 వేల నుంచి 70 వేల మంది ఉపాధి పొంది పనిచేస్తున్నారు. శ్రీ సిటీ వారి సౌజన్యంతో రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు సౌక ర్యాలు, ఏఐ టెక్నాలజీ ల్యాబ్ ఏర్పాటు చేసి ప్రపంచంలో ఎక్కడైనా ఇక్కడి విద్యార్థులు రాణించేలా చర్యలు చేపడతాం. ఇక్కడ ఉన్న 8 ప్రాథమిక పాఠశాలలలో నాణ్యమైన అందించేలా చర్యలు చేపడతాం. ఇక్కడి అంగన్‌వాడీలలో చిన్న పిల్లల్లో ఉన్న కొన్ని లోపాలను సకా లంలో గుర్తించి వాటిని సరిచేయడానికి గ్రో అండ్ కేర్ వారితో పైలట్ ప్రాజెక్ట్ అమలు చేస్తున్నాం. మరుగుదొడ్లు వంద శాతం స్థాయిలో ఉండాలంటే ఈ గ్రామాల్లో 35 అవసరమవుతాయి. వాటిని ఈ ఫిబ్రవరి లోపు పూర్తి చేయాలి. బహిరంగ మల విసర్జన లేని గ్రామాలు కావాలని సూచించారు.

## పైప్‌లైన్ గ్యాస్‌కు చర్యలు

137 మందికి అర్హత ఉన్న వారికి వచ్చే నెల నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. 286 మందికి అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేస్తాం. ఒక సంవత్సరం లోపు పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. గ్యాస్ కనెక్షన్ 286 మందికి లేనివారికి అందరికీ ఈ నెలాఖరు లోపు గ్యాస్ కనెక్షన్ మంజూరు చేస్తాం. పైప్ లైన్ గ్యాస్ ఇచ్చే విధానం పట్టణాల్లో అమల్లో ఉంది. ఇది సురక్షితం..ఈ విధానంలో ఇక్కడ గ్యాస్ తీసుకునేలా త్వరలో చర్యలు తీసుకుంటాం. వారికి దీపం పథకం కింద అందే సబ్సిడీ విధానం ఫలాలు అందించేలా చర్యలు తీసుకుంటాం. 87 ఇళ్లకు కొళాయి కనెక్షన్ లేని వాటికి జల్ జీవన్ మిషన్ కింద రక్షిత మంచినీరు 24/7 అందేలా చర్యలు చేపడతాం.

## ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్.. ఈవీ వెహికల్స్‌కు నమూనా

ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ప్యానెల్ 3 కిలోవాట్‌ల వరకు ఏర్పాటు చేసుకుంటే 78 వేలు సబ్సిడీ, 2 కిలో వాట్ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేసుకుంటే 60వేలు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుంది. అలాగే తమ గృహానికి రోజుకు కావాల్సిన విద్యుత్ వాడుకుని అదనపు మిగులు విద్యుత్‌ను విద్యుత్‌శాఖకు ఇస్తేదాని ద్వారా కూడా మీకు ఆదాయంవస్తుంది.అదనంగా విద్యుత్ తయారు చేసి ఇస్తే యూనిట్‌కు రూ.2.80ఆదాయం వచ్చేలా చేస్తాం. ఈ ఉగాదికి అందరికీ సోలార్ రూఫ్ టాప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించా. మీరు పెట్టే ఖర్చు మీకు తిరిగి నాలుగైదు సంవత్సరాల్లో తిరిగి వస్తుంది. ప్రజలు దీనిని వినియోగించుకోవాలి. దీని ద్వారా కరెంట్ బిల్లు లేని విద్యుత్ తయారు చేసుకోవచ్చు. ఈ సోలార్ విద్యుత్ విధానం ద్వారా పైసా ఖర్చు లేకుండా గృహాలకు విద్యుత్‌ను, వాహనాలకు చార్జింగ్ చేసుకుని పెట్రోల్, డీజల్ ఖర్చు నుంచి విముక్తి పొంది ప్రయాణాలు చేయవచ్చు. వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా కన్వర్షన్‌కు అందరూ అందిపుచ్చుకోవాలి. వాహనాలకు బ్యాటరీ స్వాపింగ్ విధానం కూడా అమల్లోకి తీసుకుని వస్తున్నాం. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కోసం ఎక్కువ సేపు చార్జింగ్ స్టేషన్ల వద్ద నిరీక్షణ లేకుండా ఉంటుంది. రాష్ట్రం పర్యావరణ హితంగా ఉండాలని ఈవీ వెహిక ల్స్‌ను ప్రమోట్ చేయాలని..దీనికి నారావారిపల్లిని ఒక ఆదర్శమైన నమూనాగా ఉండాలనే ఆలోచనతో పనిచేస్తున్నానని చెప్పుకొచ్చారు.

## ప్రకృతి సేద్యంపై దృష్టిపెట్టాలి

ఇక్కడి రైతులు ప్రకృతి సేద్యంపై మక్కువ చూపాలి. పురుగు మందులు, ఎరు వులు వాడకుండా సేద్యం చేయడం వల్ల మంచి పంట తయారవుతుంది. తద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుంది. దేశంలోనే ప్రపంచంలోనే ప్రకృతి వ్యవసాయం నేనే మొదటగా ప్రారంభించా. గత ఐదు సంవత్సరాలలో దీనిని పట్టించుకోలేదు. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన పంటను నిర్ధారించడానికి ఏజెన్సీలు కూడా ఇపుడు ఏర్పాటు అవుతున్నాయి. వీటి ద్వారా పండించిన ఉత్పత్తి ఎక్కడ ఏ రైతు పండించాడు, వీటి నాణ్యత వంటి విష యాలు కూడా తెలుస్తాయి. ప్రపంచం ఇప్పుడు ప్రకృతి సేద్యం నుంచి పండించిన ఉత్పత్తులపై ఎక్కువ మక్కువ చూపుతోంది. ప్రకృతి సేద్యానికి డిమాండ్ అధికంగా ఉంది. రైతులు ప్రకృతి సేద్యంపై ఆసక్తి చూపించాలి. మైక్రో ఇరిగేషన్ చేయడం కోసం రైతులకు 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నాం. గతంలో వరి, చెరుకు వంటి పంటలు అధికంగా వేసేవారు, ప్రస్తుతం రైతులు హార్టికల్చర్ పంటలపై, డైరీ ప్రాడక్ట్స్ పై ఆసక్తి చూపుతున్నారు. తద్వారా మెరుగైన ఆదాయం చేకూరుతుంది. దీన్ని ప్రకృతి వ్యవసాయంతో పండిస్తే ఇంకా మంచి ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. డ్రోన్ టెక్నాలజీ వినియోగం కూడా పెంచేందుకు శ్రీకారం చుట్టాం. ఈ ప్రాం తంలో పశువులు ఉన్న ప్రతిఒక్కరికీ క్యాటిల్ షెడ్లను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకుని పూర్తి చేయాలి. ఆదర్శ వంతంగా ఉండేలా చూడాలి. 41 మంది బియ్యం కార్డులు లేని వారికి మంజూరుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభం

ఈనెల 18న వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభిస్తున్నాం. తద్వారా ఆధార్, కులం, నేటి విటీ, బర్త్ సర్టిఫికెట్లు, అడంగల్ వంటి 150 సర్వీసుల వరకు అందుబాటులోకి తీసు కువస్తున్నాం. సామాన్య మానవుడికి కూడా టెక్నాలజీ వినియోగించుకొని సేవలు పొందేలా రూపొందిస్తున్నాం. తద్వారా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఫోన్ లోనే కావాల్సిన సర్టిఫికెట్, సేవలను సామాన్య ప్రజలు పొందే విధంగా వాట్సప్ సర్వీ సును తీసుకుని వస్తున్నాం. హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లో భాగంగా నారావారిపల్లెలో ఉన్న ఆసుపత్రి 5వేల మంది వరకు వైద్యం అందేలా మెరుగు పరచడానికి చర్యలు తీసుకుంటా. వైద్యంకోసం వచ్చేవారికి మధ్యాహం భోజన సౌకర్యం కూడా కల్పించేందుకు చర్యలుతీసుకుంటాం. రంగంపేట నుంచి భీమవరం, మంగళంపేట వరకు రోడ్లను రూ.8కోట్లతో పూర్తిచేస్తాం. అదేవిధంగా ప్రతి వీధికి సీసీ రోడ్లు పూర్తి చేస్తాం.

## ఐటీ టవర్, నైపుణ్య శిక్షణ కేంద్రం, ఇన్నోవేషన్ హబ్

ఈ ప్రాంతంలో విద్యార్థులు, గృహిణులు విద్యను మధ్యలో ఆపేసిన వారు చదువు కొనసాగించేలా దాదాపుగా 500మంది వరకు వచ్చి చదువుకునేందుకు, పని చేసేందుకు ఐటీ టవర్ ఏర్పాటు చేస్తాం. వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి తద్వారా వారికి శ్రీసిటీ వంటి పరిశ్రమల అనుసంధానంతో ఉపాధి కూడా కల్పిస్తాం. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ తయారు కావాలి. తిరుపతి-రేణిగుంట సమీపంలో ఒక 10 ఎకరాల స్థలంలో రతన్ టాటా స్ఫూర్తితో ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేసి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు, ఇక్కడి యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం కోసం చర్యలు తీసుకుంటాం. మన ప్రాంతంలోని వారికి శ్రీసిటీ ఆధ్వర్యంలో వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ తయారు అయ్యేలా కృషిచేస్తా. ఎస్సీ మహిళలకు ఈ ఆటోలు ఇచ్చాం. తద్వారా నెలకు రూ.12 వేల వరకువారికి పెట్రోల్ డీజల్ మిగలనుంది. ఈజీ మార్ట్ ద్వారా చిన్న చిన్న కిరాణా కొట్లను మోడ రనైజ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిఒక్కరికీ ఆదాయం పెరగాలి. ఆరోగ్యం కోసం టీసీఎస్ కోలార్ లో మంచి ప్రాజెక్టుకు శ్రీకారంచుట్టింది.దానిని కూడా ఇక్కడ అడాప్ట్ చేస్తున్నాం. దీని ద్వారా మెరుగైన వైద్యం అందించే ఈ పైలెట్ ప్రాజెక్ట్‌లో మంచి ఫలితం సాధిస్తే రాష్ట్రం మొత్తం అమలు చేస్తామని తెలిపారు. మంచి పనిచేస్తున్నా కూడా వైసీపీ విషప్రచారం చేస్తోందని చెప్పారు. కేర్ అండ్ గ్రో ద్వారా అంగన్ వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు నిర్వ హిస్తూ పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాలలో మెరుగ్గా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వ్యవసాయంతో డ్రోన్ల వినియోగంతో పెనుమార్పులు

ఈ ప్రాంతంలోని చెత్తను 3 ఆటోల ద్వారా సేకరించి దీని నుంచి కంపోస్ట్‌గా తయారుచేసి చెత్త అనేది లేకుండా ఉండేలా పరిశుభ్రమైన ప్రాంతంగా మారు స్తాం. కళ్యాణి డ్యాంను కూడా టూరిజం స్పాట్‌గా అభి వృద్ధి చేస్తా. ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శ వంతంగా ఈ ప్రాంతం తయారు కావాలి. ఇక్కడ అందరు రైతు లు ముందు కొస్తే జడ్‌బీఎన్‌ఎఫ్‌కు జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయానికి వంద శాతం చర్యలు తీసుకుంటాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం. కుప్పం నియోజక వర్గాన్ని మోడల్‌గా తయారుచేస్తాం. ప్రస్తు తం వ్యవసాయం పూర్తిగా మారిపోయింది. వ్యవసాయంలో పెను మార్పులు వస్తున్నాయి. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరిగిపోయింది. డ్రోన్ల ద్వారా చెట్లను పరిశీలించవచ్చు.దెబ్బతిన్న చెట్లకు డ్రోన్ల తో పురుగుమందు వేయొచ్చు.

## ప్రజల ఆదాయం పెంచడమే లక్ష్యం

తెలుగువాళ్లు అమెరికాలో అమెరికన్ల కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. భవిష్యత్‌లో సెల్‌ఫోన్ మీకు ఆయుధంలా పనిచేస్తుంది. సంక్షేమ పథకాల పంపిణీలో మోసా లు జరగకుండా టెక్నాలజీని వినియోగిస్తాం. పలుచోట్ల ఈ-ఆటోలు పంపిణీ చేస్తున్నాం. అడిగిన ప్రతిఒక్కరికీ డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తాం. ప్రజల ఆదాయం పెంచడం...పర్యావరణ పరిరక్షణే నా లక్ష్యం. రైతులు తమకు ప్రభుత్వం అందించే పథకాలు, అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. గాడి తప్పిన పాలనను సరైన బాటలో పెట్టేందుకు ప్రభుత్వం పని చేస్తోంది. మంచి అభివృద్ధిని కల్పిస్తాం. సోలార్, పవన, పంప్డ్ ఎనర్జీలో పర్యావరణ హితంగా రాష్ట్రం ముందుకు వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

చైతన్యరథం

# బూత్ స్థాయి నుంచి పార్టీ పునర్నిర్మాణం



- కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం
- నాయకులు, పార్టీ శ్రేణులు బాధ్యతగా మెలగాలి
- ఫీడ్ బ్యాక్ తీసుకుని కష్టపడిన వారికి గుర్తింపునిస్తాం
- ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో కొత్త కార్యక్రమం
- క్షేత్రస్థాయిలో అందరూ భాగస్వాములు కావాలి
- నెలాఖరు నాటికి నామినేటెడ్ పోస్టులు మొత్తం భర్తీ
- రెడ్ బుక్‌ను మర్చిపోలేదు.. తన పని చేసుకుపోతోంది
- త్వరలో ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలా మంది జైలుకు
- చంద్రగిరి ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశంలో లోకేష్

తిరుపతి/నారావారిపల్లె(చైతన్యరథం): త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీ పునర్నిర్మా ణం చేస్తాం.. ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తాం.. పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. క్లస్టర్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో అందరిలో మూమెంట్ రావాలి. పార్టీ కోసం కొంత సమయం కేటాయించాలి. నా చుట్టూ తిరగడం వల్ల పదవులు రావు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయి. నాయకుల పనితీరుపై వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో బాధ్యతగా వ్యవహరించాలి. పార్టీలో సంస్కరణలు తేవా ల్సి ఉంది. టర్మ్ లిమిట్స్ ఉండాలి, జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను మూడోసారి కొన సాగుతున్నాను. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలి. పొలిట్‌బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30 శాతం కొత్త వారు రావాలి. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుంది. అహర్నిశలు పాటుపడ్డ వారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చాం. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుంటామని తెలిపారు.

## ప్రజల్లో మమేకమై సేవలందించండి

1994 తర్వాత టీడీపీ గెలవని నియోజకవర్గం చంద్రగిరి. ఈసారి భారీ మెజారిటీ తో గెలిచాం. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను విజయవంతం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేని విధంగా 164 సీట్లు ఇచ్చారు, మనం ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు. వారి ఆశలు, ఆకాంక్షలకు అను గుణంగా మనం సేవలందించాలి. అహంకారంగా మాట్లాడకూడదు.. రెడ్ బుక్‌ను నేను మర్చిపోలేదు..అది తన పని తాను చేసుకుపోతుంది. యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పుచేసిన ఎవరినీ వదలే ప్రసక్తి లేదు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది త్వరలో జైలుకు వెళతారు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపడొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగ ఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలి పెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. చంద్రగిరి నియోజకవర్గంలో సభ్య త్వం మంచిగా చేశారు..కష్టపడ్డారు. దేశచరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీ చేయని విధంగా కోటి సభ్యత్వం చేశాం. జనవరి 1 నుంచే కోటిమందికి ఇన్సూరెన్స్ అమలవుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. రూ.5 లక్షల బీమా ఇప్పించే బాధ్యత నాది. కార్యకర్తల పిల్లల భవిష్యత్తు గురించి అడుగుతున్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందిస్తున్నాం. స్వయం ఉపాధిపై దృష్టిసారిస్తున్నాం.

## మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

మనం చేసింది చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను మనం ఒకేసారి వెయ్యి పెంచి రూ.4 వేలు చేశాం. గత ప్రభుత్వం వెయ్యి పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. వికలాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలు చేశాం. భారతదేశంలో ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు. అన్న క్యాంటీన్లు పెట్టాం, గ్యాస్ ఉచితంగా ఇస్తున్నాం. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రాధా న్యతా క్రమంలో బాబు సూపర్ 6 హామీలు నెరవేర్చితీరుతాం. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ప్రకటించాం. త్వరలో నోటిఫికేషన్ ఇస్తాం. జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యో గాలు భర్తీ చేస్తాం. గత ప్రభుత్వంలో ఏర్పడిన గుంతలు పూడ్చడానికి రూ.2 వేల కోట్లు ఖర్చయింది. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం. సంక్షేమం, అభివృద్ధి రెండు జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళుతున్నాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం మద్దతు నిస్తోంది. ఇంకా సిబ్బంది బకాయిలు రూ.7 వేల కోట్లు క్లియర్ చేయాల్సి ఉంది. వారిలా మనం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. అడిగిన వారికి సమాధానం చెబుతున్నాం.



## కూటమిలో మనది పెద్దన్న పాత్ర

కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ ఐదేళ్లు ఓపికగా, సంయమ నంతో రాష్ట్రాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. కొన్నిసార్లు ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటాయి. కలసికట్టుగా ముందుకెళితేనే సత్ఫలితాలు వస్తాయి. ప్రజాసమస్యల పరిష్కారానికి నేను ప్రజాదర్బార్ నిర్వ హిస్తున్నాను.

1985 తర్వాత గెలవని మంగళగిరిలో 2019లో పోటీచేసి నేను ఓడిపోయాను, ఆ తర్వాత గ్రామ, మండలస్థాయిలో పార్టీని ప్రక్షాళన చేశాం. ప్రజల్లో మమేకమై పనిచేసి వారి మనసు గెలిచాం. సొంత నిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. కార్యకర్తలకు కష్టమొచ్చినపుడు నిలబడ్డా.. వారు నా వెనుక నిలబడ్డారు. ఇటీవల ఎన్నికల్లో రాష్ట్రంలోనే 3వ భారీ మెజారిటీతో గెలిచా. నన్ను, చంద్రబాబును ఓడించడానికి కుప్పం, మంగళగిరిలో ఓటుకు రూ.4 వేల చొప్పున రూ.150 కోట్లు ఖర్చుపెట్టారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తుంటారు. నేను భారీ మెజారిటీతో గెలిచినా 20 బూత్‌లలో మైనస్ వచ్చింది. ఆ బూత్‌లపై ఇప్పుడు దృష్టి పెట్టాం. ఎన్నికల్లో గెలిచాక అనునిత్యం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్నా. ప్రజాదర్బార్ నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాను.

## నామినేటెడ్ పోస్టుల్లో సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం

ఈ నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ చేస్తాం. ఏఎంసీలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం, పనిచేసే వాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్‌కు గుర్తింపునిస్తాం.పనితీరు ఆధారంగా పదవులు ఇస్తాం. అనేక మోడళ్లు తీసుకుని కార్యకర్తల బలోపేతానికి కృషిచేస్తాం. ప్రజ లు, వెంకటేశ్వరుని ఆశీస్సులతో ముందుకెళదాం. పంచాయితీ ఎన్నికలు రాబోతు న్నాయి.. అప్రమత్తంగా పనిచేయండి.

పెన్షన్, గ్యాస్ వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాలను గడప గడపకు తీసుకెళ్లండి. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. కార్పొరేషన్‌లో విలీనం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని కొందరు చెబుతున్నారు, పాత పంచాయితీలను కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం. రాజకీయాల్లో అతిగా మాట్లాడిన వారిని ప్రజలు క్షమించరు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం.గతంలో టీవీ ఆన్ చేస్తే బూతులు, దాడుల వార్తలు ఉండేవి. ప్రత్యర్థులపై కక్షసాధింపు మన విధానం కాదు, వారిని రాజకీయం గానే ఎదుర్కొందాం.

సమస్య తలెత్తినపుడు అలిగి ఇంట్లో కూర్చుంటే పార్టీకి ద్రోహం చేసిన వారవుతా రు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుని ముందుకు సాగాలని మంత్రి లోకేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పండుగ వేళా ప్రజాదర్బార్

## సమస్యల పరిష్కారంపైనే లోకేష్ దృష్టి - నారావారిపల్లెలో ప్రజల నుంచి అర్జీలు



నారావారిపల్లె(చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల అనంతరం 56వ రోజు ప్రజాదర్బార్ నిర్వ హించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనారోగ్యానికి గురైన తన తండ్రి వైద్యానికి సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చ య్యాయని, సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయగా టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వి.లీలాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికి పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూత అందించి ఆదుకోవాలని విన్నవించారు. జర్మనీలో ఎంఎస్ చదువుతున్న తన కుమార్తె గురుతేజస్వినికి విదేశీ విద్యా దీవెన పథకం కింద ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా రామచంద్రాపురం మం డలం అనుప్పల్లి గ్రామానికి చెందిన ఆకా హైమావతి విజ్ఞప్తి చేశారు. పేద కుటుం బానికి చెందిన తాను ప్రైవేటు బ్యాంకులో రుణం తీసుకుని తన కుమార్తెను ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపానని, విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఆదుకోవాలని కోరారు. లోకో మోటర్ వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరన్ సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు పెన్షన్ మంజూరు చేయాలని కడప జిల్లా చెన్నూరు మండలం దౌలతాపురానికి చెందిన సీహెచ్ మాధవి విన్నవించారు. తిరుపతి జిల్లా తిరు చానూరులోని వినాయకాపురంలో 120 మంది వరకు ఇళ్లు నిర్మించుకుని గత 43 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, పట్టా కోసం రెవెన్యూ అధికారులకు మొరపె ట్టుకున్నప్పటికీ ఫలితం లేదని మాజీ ఎంపీటీసీ ఎన్.అరుణాచలం ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు ఇళ్ల పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమారుల చదువు భారంగా మారిందని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన జే.బాలకిషోర్ కోరారు. ఎంబీఏ చదివిన తన కుమారుడికి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం 104 దేవళంపేటకు చెందిన కె.జ్యోతిశెట్టి విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరి శీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
































# నారావారిపల్లెలో ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలు

చంద్రగిరి(చైతన్యరథం): నారావారిపల్లెలో తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీ య ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతు లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లోకేష్, బ్రాహ్మణి, కుటుంబసభ్యులు, పార్టీ నేత లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం తల్లిదండ్రుల సమాధి వద్ద నివాళులు అర్పిం చారు. అంతకుముందు గ్రామ దేవత గంగమ్మ, నాగాలమ్మలకు పూజలు చేశారు.





## మంగళగిరిపై మమకారం!

- సతీమణి బ్రాహ్మణికి చేనేత చీర
- పండుగ వేళ లోకేష్ స్పెషల్ గిఫ్ట్

అమరావతి(చైతన్యరథం): మనిషి ఎక్కడ ఉన్నా ఆయన మనసంతా మంగళగిరిలోనే ఉంటుంది. మంగళగిరి చేనేతలంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. అవకాశం ఉన్న ప్రతిచోటా మంగళగిరి చేనేతను ప్రమోట్ చేస్తూ చేనేతల ఆత్మ బంధువుగా మారారు లోకేష్. చేనేతలపై అభిమానాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్నారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం కుటుంబంతో సహా నారావారిపల్లె వెళ్లిన లోకేష్... భార్య బ్రాహ్మణికి మంగళగిరి చేనేత చీరను స్పెషల్ గిఫ్ట్‌గా ఇచ్చి ఆశ్చర్యపరిచారు. బ్రాహ్మణి సంక్రాంతి రోజున మంగళగిరి చీర కట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అవకాశం ఉన్న ప్రతిచోటా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి మంగళగిరి చేనేతను ప్రమోట్ చేస్తూ బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. తమపై లోకేష్, ఆయన కుటుంబం చూపుతున్న అభి మానానికి మంగళగిరి చేనేతలు మురిసిపోతున్నారు.



## తల్లిదండ్రులకు నివాళులు

చంద్రగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నారావారిపల్లిలో పండుగ వేళ ఉల్లాసంగా గడిపారు. గ్రామ ప్రజలతో మమేకమైన ఆయన ముందుగా గ్రామ కుల దేవత గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కులదేవత నాగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం కావడంతో నందమూరి కుటుంబసభ్యులతో కలిసి నారా కుటుంబం సంక్రాంతి వేడుకలు చేసుకున్నారు. అలాగే తల్లిదండ్రులు నారా ఖర్జూరనాయుడు, అమ్మణ్ణమ్మ సమాధుల వద్ద నారా, నందమూరి కుటుంబసభ్యులు నివాళు లర్పించారు. అనంతరం ఇంటి పక్కనే ఏర్పాటు చేసిన ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలను ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.







# ఆలయాల పునర్నిర్మాణానికి శ్రీకారం

- ముందుగా నవబుపేట శివాలయం, ధర్మరాజ స్వామి ఆలయాలను పునర్నిర్మించేందుకు చర్యలు
- ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి నిర్మాణాలు
- అన్యాక్రాంతమైన దేవాదాయ శాఖ భూములు, స్థలాల వివరాలను సేకరిస్తున్నాం
- వాటిని ఖాళీ చేసేందుకు ఆరు నెలల గడువిస్తున్నాం
- అధికారులతో సమీక్షించిన మంత్రులు ఆనం, డాక్టర్ పొంగూరు



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరులో పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుడతామని, అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు వెల్లడించారు. మంగళవారం నగరంలోని నవాబుపేటలోని శ్రీ ధర్మరాజ స్వామి ఆలయం శివాలయాలను మంత్రులు ఇద్దరూ కలిసి పరిశీలించారు. దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో ఆలయాల పునర్నిర్మాణంపై మంత్రి నారాయణ అనేకసార్లు తనతో చర్చించారన్నారు. ముఖ్యంగా పురాతన ఆలయాలు వర్షాకాలంలో నీటిలో మునిగిపోతున్నాయని, అలాంటి ఆలయాలను గుర్తించి పునర్ నిర్మించాలని కోరారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానాల దగ్గర నుంచి చిన్న చిన్న ఆలయాల వరకు ఆయా ఆలయాల పునర్నిర్మాణం ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి జరగాల్సిఉందన్నారు. దేవాలయాల ఆగమ శాస్త్ర పండితులు అర్చకులు, దేవాదాయ శాఖ అధికారుల సూచనలను సలహాలు తీసుకుని పునర్నిర్మాణం పనులు చూడాలని ఆదేశించామన్నారు. ముందుగా నవాబుపేట పురాతనమైన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లేశ్వర స్వామి ఆలయం ధర్మరాజ స్వామి ఆలయాలను మంత్రి నారాయణతో కలిసి స్థలాలను రికార్డులను పరిశీలించామన్నారు. దేవస్థానం భూములు కొన్ని అన్యాక్రాంతమైనట్లు గుర్తించామన్నారు. ఆలయ స్థలాలలో గత కొన్నేళ్లుగా 24 కుటుంబాలు నివాసముంటున్నాయన్నారు. దేవాలయాల భూముల్లో నివాసాలు ఉండకూడదని న్యాయస్థానాలు తెలియజేశాయన్నారు.

కలెక్టర్ల ద్వారా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఆరు నెలల గడువులోగా ఖాళీ చేయాలని సూచించామన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ధర్మరాజస్వామి ఆలయం, శివాలయాలను పరిశీలించామన్నారు నెల్లూరులోనిఅనేక దేవాలయాల పునర్నిర్మాణానికి సంబంధించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో చర్చించామన్నారు. త్వరలో ఆలయాల పునర్నిర్మాణంపై చర్యలు చేపడతామని తెలిపారని అన్నారు. దేవాలయ భూములను స్థలాలను కొంతమంది ఆక్రమించుకున్నారని ఆరు నెలల గడువు ఇచ్చి వారిని ఖాళీచేయాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ప్రస్తుతం ఖజానా ఖాళీగా ఉన్నందున ఒకదాని తర్వాత ఒకటిగా పని చేసుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆనం రంగ మయూర్ రెడ్డి, మామిడాల మధు, కువ్వరపు బాలాజీ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గోసేవలో మంత్రి అచ్చెన్న



(చైతన్యరథం): కనుమ పండుగ సందర్భంగా బుధవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు, గోసేవలో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా శ్రీకా కుళంజిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడలో గోవులకు మంత్రి అచ్చెన్నాయుడు పూజలు చేశారు. రైతులకు వ్యవసాయంలో చేదోడుగా ఉంటున్న పశు సంపద దైవంతో సమానం అన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో పశు సంపద పరిరక్షణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్న మంత్రి అచ్చెన్నాయుడు – రాష్ట్ర వ్యాప్తంగా పశువులకు మినీ గోకులం పెద్ద నిర్మాణాలు, పశు గ్రాస క్షేత్రాలకు రాయితీ వంటి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించామన్నారు. ముందు రాష్ట్ర వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి, పశు సంపద పరిరక్షణకు, గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# హోరెత్తిన సంక్రాంతి సంబరాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
- వెంకటాపురంలో ముగ్గుల పోటీలు
- సొంత ఖర్చులతో బహుమతులు
- మహిళలతో పాదం కలిపిన సునీత



రామగిరి, (చైతన్యరథం): రామగిరి మండలం వెంకటాపురంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ వేడుకల్లో పాల్గొనడంతో ఉత్సాహం ఉరకలేసింది. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు.

ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు. మొదటి మూడు స్థానాల విజేతలకు 20 నుంచి 15వేల విలువైన సెల్ ఫోన్లను, తర్వాతి మూడు స్థానాల విజేతలకు 2 వేల నుంచి ఒక వెయ్యి రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ స్టీల్ ప్లేట్స్ బహుమతిగా పంపిణీ చేశారు. మరోవైపు మద్య పానంతో పాటు ఇతర దుర్వ్యసనాల వల్ల జరిగే అనర్థాలను, వాటి వల్ల కుటుంబ సభ్యులకు కలిగే ఇబ్బందులను గ్రామస్థులకు ఆమె వివరించారు. గ్రామంలో మహిళలు సరదాగా నృత్యాలు చేశారు. వారితో ఎమ్మెల్యే సునీత పాదం కలిపారు. ఈ ఉత్సవాలతో గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహం రేకెత్తించాయి.

# పోలేరమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే కాకర్ల

## పనిలో పనిగా సమస్యలపై ఆరా



వింజమూరు(చైతన్యరథం): కలిగిరి మండలం పోలంపాడు గ్రామంలో పోలేరమ్మ తల్లి దేవాలయాన్ని ఉదయగిరి శాసన సభ్యుడు కాకర్ల సురేష్ సందర్శించారు. పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పోలేరమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ నిండుగా ఉండాలని కోరుకున్నారు. పోలేరమ్మ అమ్మ వారి గుడికి దగ్గరలో ఉన్న పొలంపాడు చెరువు కట్టను, పరిసర ప్రాంతాలను పరిశీలించి అక్కడి సమస్యలను నాయకులను, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. కనుమ పండుగ నియోజక వర్గ ప్రజలందరికీ, పాడి పశువులను ప్రేమించే రైతన్నలకు మధురానుభూతులు మిగిలించాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకొస్తారు

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కోర్టు తీర్పుపై సోమిరెడ్డి స్పందన

నెల్లూరు, (చైతన్యరథం): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నారా చంద్రబాబు నాయుడికి హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని గత వైసీపీ ప్రభుత్వం వేయించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేయడం సంతోషదాయకమని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈకేసు వ్యవహారంలో జడ్జి ఎదుట జగన్ రెడ్డి ఆటలు సాగలేదన్నారు. పండగ పూట తెలుగు ప్రజలందరికీ ఇదినిజంగా శుభవార్త అన్నారు. అన్యాయంగా పెట్టిన ఈ కేసులో నుంచి కూడా సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. ప్రస్తుతం కోర్టు ఇచ్చిన తీర్పు ఆ సత్యాన్ని బలపరుస్తోందన్నారు. గత ఐదేళ్ల అభివృద్ధి లేకపోగా అరాచకం రాజ్యమేలిందన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన మంచు మనోజ్

## 20 నిమిషాలపాటు సమస్యను చెప్పుకున్న మనోజ్



నారావారిపల్లె (చైతన్య రథం): సినీ నటుడు మంచు మనోజ్ మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. మనోజ్ కుటుంబ సమేతంగా హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడినుంచి రోడ్డుమార్గంలో మోహన్‌బాబు యూనివర్సిటీకి భారీ ర్యాలీతో చేరుకోగా.. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల సూచనతో వెనుదిరిగిన మనోజ్, నేరుగా నారావారిపల్లె వెళ్లారు. భార్య మౌనికతో కలిసి లోకేశ్‌తో సమావేశమయ్యారు. దాదాపు 20 నిమిషాలపాటు భేటీ కొనసాగింది. అనంతరం మనోజ్ దంపతులు ఎ.రంగంపేట చేరుకుని పశువుల పండుగను వీక్షించారు. సాయంత్రం మోహన్‌బాబు యూనివర్సిటీ ఆవరణలో ఉన్న తన నానమ్మ, అమ్మమ్మ సమాధుల వద్ద నివాళులర్పించిన వెళ్లినపుడు పోలీసులు అనుమతించలేదు. కాసేపు రోడ్డుపైనే మంచు మనోజ్ బృందం బైఠాయించింది.

### మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద భారీ బందోబస్తు

తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. యూనివర్సిటీకి మంచు మనోజ్ వస్తున్నారన్న సమాచారంతో గేటువద్ద పోలీసులు వేచి ఉన్నారు. ఇప్పటికే యూనివర్సిటీలో మోహన్‌బాబు, మంచు విష్ణు ఉండడంతో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. కాలేజీ పరిసర ప్రాంతాల్లోకి ఎవ్వరినీ అనుమతించడంలేదు. గేట్లను కూడా మూసివేశారు.

చైతన్యరథం

# పెన్నమ్మ పరవళ్లపై సేదదీరిన ఆది దంపతులు

## అంగరంగ వైభవంగా తెప్పోత్సవం - తండోపతండాలుగా తరలి వచ్చిన భక్తులు

మైపాడు గేట్ చైతన్యరథం) : నగరంలోని మైపాడు గేట్, నవాబుపేట వెలసిన శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లేశ్వర స్వామి పార్వేట, తెప్పోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. బాణసంచా కాంతులలో, విద్యుత్ దీపాలంకరణతో ఆ ప్రాంతమంతా దగద్ధాయమానంగా వెలిగిపోయింది. తెప్పోత్సవాన్ని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఉత్సవమూర్తులను తెప్పోత్సవ ప్రాంతంలో కొలువు తీర్చి పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను మంత్రి నారాయణ భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం ఊరేగింపుగా తీసుకొచ్చి వీనుల విందుగా ముస్తాబు చేసిన తెప్ప మీద కొలువు తీర్చారు. ఈ సందర్భంగా నారాయణకు దేవస్థానం అర్చకులు వేదపండితులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి తదితరులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు చేశారు. తెప్పలో కొలువుదీరిన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ముందుగా మంత్రి నారాయణ పత్తివారి సత్రంలో కొలువుదీరిన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవమూర్తులను, భవానీ నగరు లోవెలసీయున్న శ్రీశ్రీశ్రీ భవాని అమ్మవారిని, శ్రీ దుర్గమ్మను, శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాన్ని,ఆంజనేయ స్వామిని, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో విచ్చేసినభక్తుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో బురదమయంగా ఉన్న కాలును శుభ్రపరిచి ఘాట్లను నిర్మించామన్నారు. ప్రభుత్వం మారడంతో ఇక్కడ ఐదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మున్సిపల్ శాఖ, దేవాదాయ శాఖ పోలీస్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి తెప్పోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించామన్నారు. స్వామి వారి తెప్పోత్సవాల్లో ప్రతి ఒక్కళ్ళు పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు.



అధికారులు సమన్వయంతో తెప్పోత్సవాన్ని విజయవంతం చేశారని అభినందించారు. మున్సిపల్ శాఖ దేవాదాయ శాఖ పోలీస్ శాఖ వివిధ శాఖల సమన్వయంతో తెప్పోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గతంలో నారాయణ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఆయన చొరవతోనే ఘాట్లను నిర్మించి బురదతో కూరుకుపోయిన కాలువను సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ముందుగా మాజీ కార్పొరేటర్ కొత్తూరు శైలజ నివాసంలో తేనెటి విందులో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరా శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి , ఆలయ ఈవో కవిత పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సవిత జన్మదిన వేడుకలు

- అందరికీ అమ్మ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ
- పాల్గొన్న గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి



పెనుగొండ(చైతన్యరథం): బీసీ సంక్షేమ మంత్రి సవిత జన్మదిన వేడుకలు నియో జకవర్గ కేంద్రం పెనుగొండలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె జీవిత చరిత్రపై ప్రత్యేకంగా ముద్రించిన అందరికీ అమ్మ సవితమ్మ ప్రత్యేక సంచికను మంత్రి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ ప్రజాహిత కార్యక్రమాలతో పెనుగొండ నియోజక వర్గంలో ఆమె తనదైన ప్రత్యేకముద్ర వేసుకున్నారని కొనియాడారు. ప్రజలు కష్టకాలంలో ఉన్న ప్పుడు ఆమె తండ్రి దివంగత రామచంద్రారెడ్డి పేరు మీద ఆమె చేస్తున్న సమాజ హిత కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయని గుర్తుచేశారు.సవిత కూడా తండ్రి బాటలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల హృదయాలను చూర గున్నారని ప్రశంసించారు. నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అందరినీ ఆదరిస్తూ అందరి హృదయాల్లో అమ్మగా ముద్ర వేసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సవిత లాంటి నాయకురాలు నియోజక వర్గంలో ఉండటం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టంగా అభివర్ణించారు. ప్రజలు ఎప్పుడు కష్ట కాలంలో ఉన్న సవితమ్మ తన వంతు సహాయాన్ని అందిస్తూ నేనున్నా అంటూ ప్రజలకు భరోసా ఇవ్వడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. అందుకే ఇక్కడ ప్రజలు సవితమ్మను తమ గుండెల్లో పెట్టుకుని అఖండ మెజార్టీతో గెలిపించి ఈరోజు మంత్రిగా చేయటం వారి అభిమానానికి ఒక ఉదాహరణ అన్నారు. ఇంతటి మహోన్నత మనసు కలిగిన మహిళా నాయకురాలి గురించి రాష్ట్ర ప్రజలందరూ తెలుసుకోవాలనే సదుద్దేశంతో ఈ ప్రత్యేక సంచికను శాతకర్ణి తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో ప్రచురించడం తనకెంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు. వేడుకలకు కృష్ణా జిల్లా మంచి వచ్చి పాల్గొనటం తనకు ఎంతోసంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే వెంకట్, టీడీపీ వడ్డెర సాధికారత రాష్ట్ర కన్వీనర్ మల్లే ఈశ్వరరావు, రాష్ట్ర టీడీపీ జనరల్ సెక్రటరీ బీసీ విభాగం పోతులయ్య, రాష్ట్ర కుమ్మరి సాధికారత కన్వీనర్ గోపాల్ గౌడ్,టీడీపీ ఈడిగ సాధికారత కన్వీనర్,మాజీ జెడ్పీటీసీ చిన్నప్పయ్య, గిరిధర్ గౌడ్, రామకృష్ణప్ప, లక్ష్మీ నారాయణ,శ్రీనివాసులు,దేవేంద్రప్ప, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## తిరుమలనాథుని సేవలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు(చైతన్యరథం): గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి కనుమ పండుగ సందర్భంగా బుధవారం ఉదయం బేస్తవారిపేట మండలం కోనపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుమల నాథస్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు,వేదమంత్రాలు, మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం



- వార్డుల్లో విస్తృత పర్యటన
- ఇచ్చిన మాటకు కట్టుబడి..
- పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

కడప (చైతన్యరథం): టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ అత్యంత అవసరమైన మురికి కాలువలు, రోడ్లను త్వరతగతిన పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే శానిటేషన్‌పై ప్రత్యేకశ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించి, తమ సమస్యలు విన్నందుకు అక్కడి ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.గత ప్రభుత్వంలో ఏనాడు ఏ వైసీపీ నాయకుడు తమ డివిజన్లో పర్యటించి తమసమస్యల పరిష్కారానికి కృషిచేయలేదని ఆవేదన వెళ్లగక్కారు.

# గోశాల మృతికి సీఎం దిగ్భ్రాంతి



అమరావతి(చైతన్యరథం): సీనియర్ పాత్రికేయుడు, రాజకీయ విశ్లేషకుడు గోశాల ప్రసాద్ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలు పాత్రికేయుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా ప్రసాద్ ఎంతో పేరు తెచ్చు కున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనపై ధైర్యంగా గళమెత్తి అన్ని వర్గాల మన్ననలు పొందారని అన్నారు. రాజకీయ పరిణామాలపై టీవీ చర్చల్లో లోతైన విశ్లేషణతో ప్రజాపక్షాన పనిచేసి తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. నిత్యం తన విశ్లేషణలు, రాతలతో సమాజ హితం కోసం పనిచేసిన ప్రసాద్ మృతి తనకు తీవ్ర విచా రం కలిగించిందని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షిస్తూ వారి కుటుం బసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మంత్రి అచ్చెన్నాయుడు సంతాపం**

సీనియర్ పాత్రికేయులు, దేవాదాయ ధర్మదాయ శాఖ నేతృత్వంలోని ఆరాధన పత్రి క సంపాదకుడు గోశాల ప్రసాద్ మృతికి వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. పాత్రికేయులుగా సుదీర్ఘకాలం పనిచేసిన ప్రసాద్ సమా జ హితం కోసం కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. ప్రసాద్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**మీడియాకు తీరని లోటు: మంత్రి కొలుసు**

సీనియర్ జర్నలిస్ట్ గోశాల ప్రసాద్ మృతికి గృహనిర్మాణ, సమాచార పౌర సంబం ధాల మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివిధ మీడియా సంస్థలు, ఛానళ్లలో విశ్లేషకుడిగా పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న ప్రసాద్ మృతి మీడియా రంగానికి తీరని లోటన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మాధవి

**వార్డుల్లో ఆకస్మిక పర్యటన**



కడప, (చైతన్యరథం) : కడప నగరం నాలుగవ డివిజన్ ఆర్కే నగర్ ప్రాంతంలో పలు సమస్యలు తిష్ట వేసుకుని కూర్చున్నాయని, త్వరగా పరిష్కరించాలని అక్కడి ప్రజలు ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి నిర్వహించే గ్రీవెన్స్‌డేలో తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు డివిజన్లో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన నిర్వహించారు.

# ఉదయగిరిలో జోరుగా టీడీపీ శాశ్వత సభ్యత్వాలు

**చేరిన సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే**

వింజమూరు, (చైతన్యరథం) :తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల నాయకులు ఆసక్తి చూపాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఇప్పటికే తీసుకున్నవారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక్క రోజులోనే నలుగురు టీడీపీ మద్దతుదారులు శాశ్వత సభ్యత్వ తీసుకోవం విశేషం. వింజమూరు మండలం గుండెమడకల సీనియర్ నాయకులు అంకినపల్లి ఓబుల్ రెడ్డి, కాకర్ల హుస్సేన్ నాయుడ, దండా పవన్ కుమార్, జలదంకి పట్టణ వాస్తవ్యులు దండా పవన్ కుమార్‌రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి గుర్రం ప్రవీణ్ బాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, సోమశిల ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ పులిగుంట మధు మోహన్ రెడ్డిలను మార్గదర్శకంగా తీసుకుని పార్టీ మద్దతుదారులు శాశ్వత సభ్యత్వం తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## నకిలీ టికెట్లతో శ్రీవారి దర్శనాలు

# పోలీసుల అదుపులో ఐదుగురి ముఠా



తిరుమల (చైతన్య రథం): నకిలీ ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300 టికెట్లు) టికెట్లతో భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొందరు దళారులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లతో భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. అనుమానం వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) విజిలెన్స్ అధికారులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను నిలిపివేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారు లు.. ట్యాక్సీ డ్రైవర్ల ద్వారా నకిలీ టికెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. విచారణలో మరో ఐదుగురు నిందితు లను అధికారులు గుర్తించారు. వారిలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కౌంటర్ ఉద్యోగి లక్ష్మీపతి, అగ్నిమాపక సిబ్బంది మణికంఠ, భానుప్రకాశ్, ట్యాక్సీ డ్రైవర్లు శశి, జగదీశ్ ఉన్నారు. లక్ష్మీపతి విధుల్లో ఉన్నప్పుడు నకిలీ టికెట్లతో దర్శనానికి పంపుతున్నట్లు గుర్తించారు. మణికంఠ సాయంతో నకిలీ టికెట్లు తయారు చేస్తున్నారని.. ట్యాక్సీ డ్రైవర్లు శశి (తిరుపతి), జగదీశ్ (చెన్నై) ద్వారా భక్తులకు టికెట్లు విక్రయి స్తున్నట్లు తేల్చారు. హైదరాబాద్, ప్రొద్దు టూరు,బెంగళూరుకు చెందిన 11మంది భక్తుల నుంచి రూ.19వేలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులను తితిదే విజిలెన్స్ అధికారులు, వన్ టౌన్ పోలీసులు విచారిస్తున్నారు.

# ధర్మవరంలో వైభవంగా జ్యోతుల ఉత్సవం

- **చౌడేశ్వరి అమ్మవారి శతజ్యోతుల మహోత్సవంలో పరిటాల శ్రీరామ్**
- **పట్టణంలోని చౌడేశ్వరీ అమ్మవారి ఆలయాల దర్శనం**
- **స్వయంగా జ్యోతులు ఎత్తి ఊరేగింపులో పాల్గొన్న శ్రీరామ్**



ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరంలో అశేష భక్త జనసందోహం నడుమ చౌడేశ్వరి అమ్మవారి శత జ్యోతుల మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. మంగళ, బుధవారాల్లో పట్టణంలో జ్యోతుల ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని 29వ వార్డులోని వజ్ర చౌడేశ్వరి అమ్మవారు, 24వ వార్డులోని స్వర్ణకళ చౌడేశ్వరి అమ్మవారు కట్ట, 21వ వార్డులోని దివ్య చౌడేశ్వరి దేవి అమ్మవారు కట్ట, 16వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం, 17వ వార్డులోని విజయ చౌడేశ్వరి అమ్మవారు కట్ట, 5వ వార్డులోని విజయ చౌడేశ్వరి దేవాలయం, 7వ వార్డులోని అభయ చౌడేశ్వరి అమ్మవారు దేవాలయం, 3వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 17వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి కట్ట, 39వ వార్డులోని చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 35వ వార్డులోని రాజ్యలక్ష్మి చౌడేశ్వరి అమ్మవారి కట్ట, 19వ వార్డులోని మహాలక్ష్మి చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 20వ వార్డులోని చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయం, 20వ వార్డులోని చౌడేశ్వరి దేవి అమ్మవారి కట్ట, 15వ వార్డులోని శాంతకళాదేవి అమ్మవారి దేవాలయాల్లో ఆయన ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. బుధవారం తెల్లవారు జామున ఆయన అమ్మవారిని దర్శించుకుని స్వయంగా జ్యోతులు ఎత్తారు. పట్టణంలో జరిగిన జ్యోతుల ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. తలపై జ్యోతులు పెట్టుకుని అమ్మవారిని కీర్తిస్తూ నృత్యాలు చేస్తూ సాగిన ఈ ఊరేగింపు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అగ్నిమహోత్సవాన్ని శ్రీరామ్ తిలకించారు. అమ్మవారి జ్యోతుల ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలోని చేనేతలకు అంతా మంచి జరిగేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు.

## హైకోర్టు జడ్జిలుగా ఆర్గురి పేర్లు

# సిఫార్స్ చేసిన 'సుప్రీం' కొలీజియం



ఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు, ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

మళ్లీ క్షీణించిన వాయు నాణ్యత


# కఠిన ఆంక్షలలోకి ఢిల్లీ

ఢిల్లీ వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంది. వాయు నాణ్యత తీవ్రస్థాయికి పడిపోవడంతో కాలుష్య కట్టడి కోసం తక్షణమే కఠిన నిబంధనలు అమలు చేయాలని 'ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ కమిషన్' నిర్ణయించింది. ఈ క్రమంలోనే దేశ రాజధాని పరిధిలో మరోసారి 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్' ఆంక్షలు విధించింది. స్థానికంగా వాయునాణ్యత సూచీ మంగళవారం 275గా ఉండగా.. బుధవారం సాయంత్రం 6 గంటలకు 396కు పెరిగింది. దట్టమైన పొగమంచు, కనిష్ఠ ఉష్ణోగ్రతల వంటి పరిస్థితుల కారణంగా గాలి నాణ్యత పడిపోయినట్టు తెలుస్తోంది. స్థానికంగా ఏక్యూఐ త్వరలోనే 400 దాటే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. ఈ నేపథ్యంలోనే జీఆర్ఏపీ-3, 4 ఆంక్షలు అమలు చేయాలని అధికార యంత్రాంగాన్ని సీఏక్యూఎం ఆదేశించింది. 'జీఆర్ఏపీ-4' కింద నిర్మాణ



సంబంధిత కార్యకలాపాలపై తాత్కాలిక నిషేధం, 10, 12 తరగతులు మినహా మిగతా విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు తదితర చర్యలు తీసుకుంటారు. ప్రతికూల వాతావరణం, వాహనాల ఉద్గారాలు, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం, ఇతర కాలుష్య కారకాల కారణంగా ఏటా శీతాకాలంలో ఢిల్లీ-ఎన్సీఆర్లో వాయునాణ్యత తీవ్రంగా ప్రభావితమవుతోంది.

# నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్










- ఐఎన్ఎస్ నీలగిరి, ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ కూడా
- జాతికి అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- నౌకాదళానికి సరికొత్త బలమంటూ వ్యాఖ్య

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు.

వీటిరాకతో నౌకదళ బలం మరింత పటిష్ఠంకానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది.

ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... "దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది" అని వివరించారు.

"సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు.

ఐఎన్ఎస్ సూరత్: పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.

ఐఎన్ఎస్ నీలగిరి: పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు.

ఐఎన్ఎస్ వాఘ్‌షీర్: పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్సుకు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

# భారత్‌కు మెటా క్షమాపణలు

## జుకర్‌బర్గ్ అతి వ్యాఖ్యల ఫలితం..

ఇటీవల లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీంతో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆయనపై చర్యలకు సిద్ధమైంది. ఈక్రమంలోనే మెటా స్పందిస్తూ.. భారత ప్రభుత్వానికి క్షమాపణలు తెలియజేసింది. అనుకోకుండా జరిగిన పొరపాటును క్షమించాలని కోరింది. జుకర్‌బర్గ్ వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన పోస్టుకు మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ (పబ్లిక్ పాలసీ) శివనంద్ తుక్రాల్ స్పందించారు. "2024లో జరిగిన ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీలు మళ్లీ విజయం సాధించలేదంటూ మార్క్ చేసిన వాదన చాలా దేశాల్లో నిజమే కానీ భారత్‌లో మాత్రం కాదు. అనుకోకుండా జరిగిన ఈ పొరపాటుకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. మెటాకు భారత్ అతి ముఖ్యమైన భాగస్వామి. ఈ దేశ సృజనాత్మక భవిష్యత్తులో మేము కీలక పాత్ర పోషించేందుకు ఎదురుచూస్తున్నాం" అని రాసుకొచ్చారు.

**అసలేం జరిగిందంటే..**

జనవరి 10న జుకర్‌బర్గ్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా గతేడాది జరిగిన ఎన్నికల అంశాన్ని ప్రస్తావించారు. "2024 అతి పెద్ద ఎన్నికల ఏడాదిగా నిలిచింది. భారత్ సహా అనేక దేశాల్లో ఎన్నికలు జరిగాయి. అందులో ప్రతిచోటా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఓడిపోయాయి. అది ద్రవ్యోల్బణం వల్ల కావొచ్చు. లేదా కొవిడ్‌ను ఎదుర్కోవడానికి తీసుకొచ్చిన ఆర్థిక



విధానాల వల్ల కావొచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రభావం కన్పించింది" అని మెటా అధినేత వ్యాఖ్యానించారు.

దీంతో ఇది కాస్తా పెను వివాదానికి దారితీసింది. జుకర్‌బర్గ్ వాదనను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తీవ్రంగా ఖండించారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో 2024లో నిర్వహించిన ఎన్నికల్లో 64కోట్ల మంది ఓటర్లు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంపై విశ్వాసం ఉందని తేల్చిచెప్పారు. కొవిడ్-19 తర్వాత భారత్ సహా అధికారంలో ఉన్న అనేక ప్రభుత్వాలు ఓడిపోయాయి అని జుకర్‌బర్గ్ చెప్పడంలో వాస్తవం లేదు. 80 కోట్ల మందికి ఉచిత ఆహారం మొదలు 220కోట్ల వ్యాక్సిన్లు అందించడంతోపాటు కొవిడ్ సమయంలో ప్రపంచ దేశాలకు భారత్ సాయం చేయడం వంటి నిర్ణయాలు మోదీ మూడోసారి విజయానికి నిదర్శనంగా నిలిచాయి" అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. స్వయంగా జుకర్‌బర్గ్ నుంచి ఇలాంటి అసత్య సమాచారం రావడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్న కేంద్రమంత్రి.. వాస్తవాలు, విశ్వసనీయతను కాపాడుకుందామంటూ మెటాను ట్యాగ్ చేశారు. ఈ క్రమంలోనే మెటా స్పందిస్తూ భారత్‌కు క్షమాపణలు తెలియజేసింది..



# దేశ సంపద పేదలకోసమా?

## సైకిల్ ట్రాకుల కోసమా?: సుప్రీం ప్రశ్న

ఢిల్లీ: ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బుతో దేశమంతా సైకిల్ ట్రాక్లు ఏర్పాటు చేయాలని పిటిషన్ వేసిన వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖజానానుంచి వచ్చే డబ్బును పేదలకు ఇళ్లు, ఆరోగ్యం, విద్యా మొద లైన సౌకర్యాలు కల్పించడానికి వినియోగించాలా లేక దేశంలో సైకిల్‌ట్రాకులు వేయడానికి ఉపయోగించాలా? అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. అనేక నగరాల్లో పేద ప్రజలు సరైన నివాసాలు లేక మురికి వాడల్లో నివసిస్తు న్నారని.. వారికి సరైన ఆరోగ్య, విద్యా సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేసింది. దేశ ప్రజల సమస్యలు వదిలేసి సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు గురించి న్యాయస్థానాన్ని ఆశ్ర యించిన మీఆలోచన చాలాగొప్పదని చురకలు అంటిం చింది. పిటిషనర్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ ఎంపిక చేసిన నగరాలు, పట్టణాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించే అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ స్కీమును ప్రస్తావించారు. దీని కింద అనేక రాష్ట్రాల్లో సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు.

చలి కాలంలో విపరీతమైన మంచు, వాయు కాలు ష్యం వల్ల దేశ రాజధానిలో తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయని.. సైకిల్ ట్రాకులు నిర్మించడం వల్ల వాటిని కొంత మేరకు నివారించే అవకాశం ఉందని పేర్కొన్నా రు. పిటిషనర్ కోరిన విధంగా ప్రభుత్వాలు చేస్తాయని అనుకోవడం అతడి పగటి కలే అవుతుందని పేర్కొం టూ.. న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# ఆ జీవ సమాధిని తవ్వండి

## పోలీసులకు కేరళ హైకోర్టు ఆదేశం




కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో ఓ వ్యక్తి జీవ సమాధి అంశం వివాదాస్పదంగా మారింది. స్థానికులు అతడి మరణంపై ఫిర్యాదు చేయగా పోలీసులు సమా ధిని తవ్వడానికి వెళ్లారు. అయితే కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఈ అంశం హైకోర్టుకు చేరింది. ఆ సమాధిని తవ్వాల్సిందేనని హైకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గోపాలన్ స్వామి అలియాస్ మణ్యన్ జీవ సమాధి అయ్యారని కొద్దిరోజుల క్రితం ఆయన కుటుం బీకులు పోస్టర్లు ప్రచురించారు. బంధువులు, స్థానికుల కు తెలియకుండా అతన్ని నెయ్యటింకరలోని ఓ దేవాల యం సమీపంలో పూడ్చిపెట్టడం అనుమానాలకు తావి చ్చింది. ఎవరూ చూడకుండా తనను సమాధి చేయాలని గోపాలన్ చెప్పినట్టు ఆయన కుమారులు సనందన్, రాజేసన్ చెబుతుండటం మిస్టరీగా మారింది. ఇందులో ఏదో మతలబు ఉందని స్థానికులతోపాటు, మృతుడి బంధువులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా.. వారు కలెక్టర్‌కు నివేదిక పంపించారు. తొలుత సబ్ కలెక్టర్ ఆల్ఫ్రెడ్ ఓవీ తన సిబ్బందితో వెళ్లి సమాధిని తవ్వాలని ఆదేశించారు. ఈ చర్యను గోపాలన్ భార్య, కుమారులు అడ్డుకున్నారు. సమాధిని తవ్వడానికి వీల్లేదని అడ్డుపడ్డా రు. అయితే స్థానికులు మాత్రం సమాధిని తవ్వి తీరా ల్సిందేనని పట్టుబట్టారు. దీంతో అధికారులు న్యాయ పరంగా ముందుకెళ్లారు. సమాధిని తవ్వాలని హైకోర్టు ఆదేశించడంతో మరోసారి ఆ ప్రాంతంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. తమ నమ్మకాలను కాపాడాలని సనందన్ హిందూ సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

ఎవరికీ తెలియకుండా గోపాలన్ చనిపోవడంపై తమకు అనుమానం ఉందని స్థానికుడొకరు తెలిపారు. కనీసం బంధువులకైనా సమాచారం ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. మృతుడికి కంటి చూపు సరిగా లేదని అలాంటి వ్యక్తి తనకు తానుగా జీవ సమాధి ఎలా అవు తారని సందేహం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా ఇంట్లో నుంచి బయటకు రాని మనిషి అకస్మాత్తుగా ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే నమ్మశక్యంగా లేదన్నారు.

# ముందుంది.. ముప్పతిప్పలు!

- సాయుధ ఘర్షణలు.. ప్రకృతి ప్రకోపాలు..
- సోషల్ మీడియా అసత్య ప్రచారమూ పెను ముప్పే
- దావోస్ డబ్ల్యుఈఎఫ్ సమావేశాల్లో నివేదిక





ఒకవైపు ఉక్రెయిన్– రష్యాల మధ్య యుద్ధం ఎంతకూ తెగడం లేదు. మరోవైపు గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా ఆయా దేశాల మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నడుమ.. 2025కు సంబంధించి దేశాలమధ్య సాయుధ ఘర్షణలే ప్రపంచానికి అతిపెద్ద ముప్పు అని ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో డబ్ల్యుఈఎఫ్ సమావేశాల సందర్భంగా వార్షిక 'అంతర్జాతీయ నష్ట ప్రమాద నివేదిక'ను విడుదల చేసింది. 900 మంది నిపుణులు, విధానకర్తలు, పరిశ్రమాధిపతులను సర్వే చేసి దీన్ని రూపొందించింది. మొత్తం మీద వాతావరణ సంక్షోభాలను తక్షణ, స్వల్ప, దీర్ఘకాలిక ముప్పుగా పరిగణించింది.

దేశాల మధ్య సాయుధ ఘర్షణలు, విపత్కర వాతావరణ పరిస్థితులు, భౌగోళిక–వాణిజ్య వివాదాలు, తప్పుడు సమాచార వ్యాప్తి, సామాజిక విభజనలను ఈ ఏడాదికి సంబంధించి మొదటి ఐదు తీవ్ర ముప్పులుగా పేర్కొంది. వచ్చే రెండేళ్లలో తప్పుడు సమాచార వ్యాప్తి అతిపెద్ద ముప్పుగా తేల్చింది. దీంతోపాటు ప్రకృతి ప్రకోపాలు, దేశాల సాయుధ ఘర్షణలు, సామాజిక విభజనలు, సైబర్ గూఢచర్యాలను స్వల్పకాలిక ముప్పులుగా వర్గీకరించింది. వచ్చే పదేళ్లలో వాతావరణ వైపరీత్యాలను తీవ్ర ముప్పుగా పరిగణించింది. జీవవైవిధ్య నష్టం– పర్యావరణ వ్యవస్థ పతనం, భూమి ఆవరణ వ్యవస్థల్లో మార్పులు, ప్రకృతి వనరుల కొరత, తప్పుడు సమాచార వ్యాప్తిని దీర్ఘకాలిక ముప్పులుగా పేర్కొంది.

**భారత్ వంటి దేశాలు ప్రత్యామ్నాయ శక్తులుగా..**

రాబోయే దశాబ్ద కాలంలో ప్రపంచ రాజకీయాల దృక్పథం విషయానికొస్తే.. చాలామంది నేతలు బహుళ ధ్రువ, వికేంద్రీకరణ పరిస్థితులను ఆశిస్తున్నట్టు నివేదిక తెలిపింది. పాశ్చాత్య దేశాల ఆధిపత్యంలో క్షీణత కొనసాగుతుందని.. చైనా, భారత్, గల్ఫ్ దేశాల రూపంలో ప్రత్యామ్నాయ శక్తులు బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, దేశాల మధ్య విశ్వాసం సన్నగిల్లడం, వాతావరణ సంక్షోభాల వంటివి ప్రపంచానికి సవాళ్లుగా మారాయని డబ్ల్యుఈఎఫ్ ఎండీ మిరెక్ దుసెక్ తెలిపారు. పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడమా? లేదా సంక్లిష్టతలను ఎదుర్కోవడమా? అనేది నేతల చేతుల్లోనే ఉందన్నారు.

## ఓడబ్ల్యూపీ నిబంధనల సడలింపు

**కెనడా నిర్ణయంతో భారతీయులకూ ఊరట**



కెనడాలోని అంతర్జాతీయ విద్యార్థులు/ఉద్యోగుల భాగస్వాములకు ఇచ్చే ఓపెన్ వర్క్ పర్మిట్ల వీసా నిబంధనలను అక్కడి ప్రభుత్వం సడలించింది. నిబంధనలకు లోబడి, అర్హులైన భాగస్వాములు 21 జనవరి 2025నుంచి వర్క్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. కెనడా ఆర్థికవ్యవస్థ, కార్మిక శక్తికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా వేలాది భారతీయులకు ప్రయోజనం కలగనున్నట్లు తెలుస్తోంది. తన పదవికి రాజీనామా చేయనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించిన కొన్ని రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం.

అర్హత కలిగిన అంతర్జాతీయ విద్యార్థులు, విదేశీ కార్మికుల భాగస్వాములు ఈ ఓపెన్ వర్క్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. 16 నెలలు అంతకంటే ఎక్కువ కాల పరిమితి ఉన్న మాస్టర్స్, పరిశోధక లేదా ఎంపిక చేసిన ప్రొఫెషనల్ కోర్సుల్లో నమోదు చేసుకున్న వాళ్ల కుటుంబీకులకే సడలింపు వర్తిస్తుంది. ఉద్యోగుల విషయానికొస్తే.. ఓడబ్ల్యూపీ కోసం దరఖాస్తు చేసుకునే సమయానికి ఉద్యోగి పని కాలపరిమితి కనీసం 16నెలలు మిగిలి ఉండాలి. అయితే, విదేశీ కార్మికులపై ఆధారపడిన పిల్లలు. మాత్రం ఇందుకు అర్హులు కాదు. అయినప్పటికీ.. మునుపటి నిబంధనల ప్రకారం ఆమోదం పొందిన వారు మాత్రం రెన్యూవల్ చేసుకొని దానిని కొనసాగించవచ్చు.

## భారత్, యూఎస్ ప్రయోజనాలను దెబ్బ తీసే కుట్ర

**కేంద్రానికి అత్యున్నతస్థాయి అధికారుల కమిటీ నివేదిక**

ఢిల్లీ: భారత్, అమెరికా భద్రతా ప్రయోజనాలను దెబ్బతీసే దురుద్దేశంతో కొన్ని శక్తులు పనిచేస్తున్న విషయాన్ని అత్యున్నతస్థాయి అధికారుల విచారణ కమిటీ గుర్తించింది. దర్యాప్తులో తెలిసిన అంశాలతో రూపొందించిన తుది నివేదికను తాజాగా భారత ప్రభుత్వానికి అందజేసింది. 2023 నవంబరులో ఏర్పాటైన ఈ కమిటీ విచారణకు అవసరమైన కీలక సమాచారాన్ని అమెరికా అధికారులు భారత్‌తో పంచుకున్నారు. కొన్ని వ్యవస్థీకృత నేర బృందాలు, ఉగ్రవాద సంస్థలు, మాదక ద్రవ్యాల ముఠాలు తదితరులు చేస్తున్న కార్యకలాపాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సమాచారం ఆధారంగా భారత్‌లో ఏర్పాటైన విచారణ కమిటీ స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టింది. యూఎస్ అధికారులు ఇచ్చిన లీడ్లు తీసుకొని కూపీ లాగింది.



భారత్‌లోని పలు విచారణ సంస్థల్లో పనిచేస్తున్న అధికారుల నుంచి కూడా విచారణ కమిటీ కీలక సమాచారం రాబట్టింది. పలు కేసులకు సంబంధించిన దస్త్రాలను నిశితంగా పరిశీలించింది. ఈక్రమంలో యూఎస్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించారు. భారత్, అమెరికా అధికారులు పలుమార్లు ఇరు దేశాల్లో పర్యటించి తెలిసిన సమాచారాన్ని పంచుకున్నారు.

సుదీర్ఘ విచారణ అనంతరం అత్యున్నతస్థాయి అధికారుల విచారణ కమిటీ తమ నివేదికను భారత ప్రభుత్వానికి అందజేసింది. దేశ ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కుట్ర పన్నిన ఓ వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. విచారణ చేపడుతున్న క్రమంలో ఆ వ్యక్తి నేర సంబంధాలు, పూర్వాపరాలు బయటపడ్డాయని వెల్లడించింది. వీలైనంత త్వరగా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరింది. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని చెప్పింది. ప్రభుత్వ పరంగా కొన్ని విధానాలను మెరుగు పరచుకోవాల్సి ఉందని విచారణ కమిటీ సిఫారసు చేసింది. కొన్ని మార్పులు చేస్తే ఇలాంటి నేరాలపై భారత ప్రతిస్పందన సామర్థ్యం బలోపేతమవుతుందని వ్యాఖ్యానించింది.

## పోలాండ్ సరిహద్దుల్లో రష్యా భీకర దాడి

**రంగంలోకి నాటో యుద్ధ విమానాలు...**



పోలాండ్ సరిహద్దుల్లో ఉక్రెయిన్‌పై రష్యా నేడు భీకర దాడికి పాల్పడింది. కీలకమైన గ్యాస్, ఎరువుల సరఫరా కేంద్రాలే లక్ష్యంగా చేసుకొని మాస్కోకు చెందిన ఏడు టీయూ–22, ఆరు టీయూ–95 స్ట్రాటజిక్ బాంబర్లు బాంబు దాడులకు దిగాయి. పోలాండ్ సరిహద్దుకు అత్యంత సమీపంలో రష్యా క్షిపణులు పడ్డాయి. దీంతో నాటో దళాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే ఫైటర్ జెట్ విమానాలు గాల్లోకి ఎగిరాయి. నేలపైవున్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయని నాటో ఆపరేషనల్ కమాండ్ హెడ్‌క్వార్టర్ నుంచి ప్రకటన వెలువడింది.

ఉక్రెయిన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు మొత్తం 40 క్షిపణుల్లో 30ని నేల కూల్చినట్టు అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. వీటికి అదనంగా మరో 70 అటాక్ డ్రోన్లు కూడా దాడి చేశాయన్నారు. నాటో సదస్సులో మిత్ర దేశాలు ఇచ్చిన హామీలు ఇంకా కొన్ని అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. ఎయిర్ డిఫెన్సల సరఫరాను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు ఉక్రెయిన్ నేషనల్ గ్రిడ్‌లో సమస్య కారణంగా ఆరు ప్రదేశాల్లో అత్యవసర కరెంట్ కోతలు విధిస్తున్నారు.

నిన్న రష్యాపై ఉక్రెయిన్ చేసిన దాడికి ప్రతీకారంగానే ఈ దాడి చోటు చేసుకొన్నట్లు రక్షణ నిపుణులు అంచనావేస్తున్నారు. ముఖ్యంగా బ్రిటన్ తయారీ స్ట్రామ్ షాడో, అమెరికా తయారీ ఏటీఏసీఎంఎస్‌లను కీవ్ వాడుతుండటంతో మాస్కో దళాలు ఇబ్బంది పడుతున్నాయి. మంగళవారం దాదాపు 14 క్షిపణులు, 200 డ్రోన్లతో రష్యాపై విరుచుకుపడింది. కెమికల్ ఫ్యాక్టరీలు, విద్యుత్తు కేంద్రాలను లక్ష్యంగా చేసుకొన్నాయి. తాము 2 మిలియన్ డాలర్ల విలువైన స్ట్రామ్ షాడో క్షిపణులను కూల్చేసినట్టు రష్యా ప్రకటించింది.

## 'ఎమర్జెన్సీ' తెచ్చిన తంటా!

**దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్ట్**

అనూహ్యంగా ఎమర్జెన్సీ ప్రకటించి పెను చిక్కులు తెచ్చుకున్నారు దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్. ఇప్పటికే అభిశంసనకు గురైన ఆయనను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. 'మార్షల్ లా' విధించి చట్టాన్ని ఉల్లంఘించినందుకుగానూ యోల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం తెల్లవారుజామున వందలమంది దర్యాప్తు అధికారులు అధ్యక్ష నివాసానికి చేరుకున్నారు.. తొలుత అధ్యక్ష భద్రతా దళాలు వీరిని అడ్డుకున్నాయి. కొంతసేపు ప్రతిష్టంభన నెలకొన్న తర్వాత దర్యాప్తు అధికారులు అధ్యక్ష నివాసం లోపలికి వెళ్లి యూన్ సుక్ యోల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం భారీ భద్రత నడుమ ఆయనను అక్కడినుంచి తరలించారు. గతంలో యోల్‌ను అరెస్టు చేసేందుకు ఓసారి ప్రయత్నించగా.. పెద్దఎత్తున ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఆ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నేడు భద్రతను కట్టుదిట్టం చేశారు.

ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. గతేడాది డిసెంబరులో దక్షిణ కొరియా అధ్యక్షుడు 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను విరమించుకున్నా.. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో 'మార్షల్ లా' అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు.

మార్షల్ లా ఉత్తర్వులు జారీ చేసి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టినందుకు ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్ (జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా.. 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో ఆయన అభిశంసనకు గురై అధ్యక్ష అధికారాలను కోల్పోయారు. మరోవైపు అత్యవసర పరిస్థితి విధించిన నేపథ్యంలో దానిపై విచారించేందుకు దర్యాప్తు అధికారులు పలుమార్లు సమన్లు జారీ చేశారు. వాటికి ఆయన స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించగా.. అరెస్టు వారెంట్ జారీ అయ్యింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

# టీమ్ ఇండియాకు ఇంగ్లండ్‌తో అగ్ని పరీక్షే!

## మరో వారంలో టీ20లు, వన్డేలు ప్రారంభం - ఛాంపియన్స్‌ట్రోఫీకి ముందే పుంజుకునేనా?




టీమ్ ఇండియాకు పొట్టి ప్రపంచకప్ గెలిచిన ఆనందం ఏడాది కూడా నిలవలేదు. ఆ టోర్నీ ముగిసిన నాటి నుంచి వరుస ఓటములను చవిచూస్తూ వస్తోంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అలవోకగా వెళ్లడం ఖాయమనుకున్న వేళ.. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌ల ఫలితాలతో చతికిలపడింది. దీనికి తోడు డ్రెస్సింగ్ రూమ్ విషయా లూ అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ దశలోనే బజ్‌బాల్‌తో క్రికెట్‌ను సమూలంగా మార్చేస్తామంటూ దూసుకెళ్తున్న ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనకు వస్తోంది. మరో వారంలో మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ సీజన్లో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది.

### వన్డేలే కీలకం

తొలుత టీమ్ ఇండియా ఐదు టీ20ల్లో ఇంగ్లండ్ జట్టుతో తలపడనుంది. హారీ బ్రూక్, జోస్ బట్లర్, లివింగ్ స్టోన్, ఫిల్ సాల్ట్ వంటి అనుభవజ్ఞులతో ఆ టీమ్ బలంగా ఉంది. మరోవైపు భారత్కు కీలక అస్త్రమైన జస్ప్రీత్ బుమ్రా గాయం బారిన పడి విశ్రాంతిలో ఉన్నాడు. దీంతో పొట్టి సిరీస్లో భారం మొత్తం మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్ పైనే పడనుంది. ఈ సిరీస్లోలో షమీ సత్తా చూపిస్తే ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి బౌలింగ్ విషయంలో భారత్ చింత కొంచెం దూరం కానుంది. బ్యాటింగ్‌లో సూర్య కుమార్, హార్దిక్ మినహా మిగిలిన వారంతా కుర్రాళ్లే. సంజు శాంసన్, తిలక్ వర్మ, అభిషేక్ శర్మ, రింకూ సింగ్ ఇలా అందరూ తమదైన రోజున మ్యాచ్ను గెలిపించగల సత్తా ఉన్నవారే. ఎటొచ్చి.. వన్డేలే భారత్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. 2023 ప్రపంచకప్ తర్వాత భారత్ సరిగ్గా వన్డేలు ఆడలేదు. గతేడాది శ్రీలంకతో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. 27 ఏళ్ల తర్వాత లంకకు సిరీస్ కోల్పోయి ఓ చెత్త రికార్డు ను మూటగట్టుకొంది. మూడు మ్యాచ్‌లలో 27 వికెట్లను లంక స్పిన్నర్లు కూల్చారు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్లో భారత్‌లో పిచ్‌లపై జరగనుంది. అదిల్ రషీద్ వంటి నాణ్యమైన స్పిన్నర్ ఆ జట్టులో ఉన్నాడు. అతడికి అండగా లివింగ్ స్టోన్ వంటి వారు భుజం కాసే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత మ్యాచ్లకు వేదికైన యూఏఈ పిచ్ లు స్పిన్నర్లకు సహకరించే అవకాశాలుండటంతో ఈ సిరీస్ భారతకు వార్మప్‌గా ఉపయోగప డుతుందనడంలో సందేహం లేదు.

### వారి ముగ్గురికి గడ్డుకాలమే..

విమర్శల జడివానలో తడిసి ముద్దయిన స్టార్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మకు ఈ సిరీస్ కీలకం. ఇందులో రాణించకుండా ఛాంపియన్స్ ట్రోఫీకి వెళ్లి.. అక్కడా విఫలమైతే కెరీర్ కష్టాల్లో పడ్డట్లే కాకపోతే కొన్ని నెలల క్రితం ఆడిన లంక సిరీస్లో రోహిత్ రాణించడం ఒక్కటే ఊరట. ఇక ఇప్పటివరకు కోచ్ ఎలాంటి వండర్లు చూపని గంభీర్ కు ఈ సిరీస్ అగ్ని పరీక్షే. బుమ్రా ఇంగ్లండ్తో వన్డే సిరీస్ నాటికి కోలుకుంటే షమీతో కలసి పేస్ దళాన్ని నడిపిస్తాడు. రికార్డుల్లో భారత్ పై చేయి.

– ఇప్పటివరకు టీ20ల్లో ఇరు జట్లు 24 సార్లు తలపడితే.. 13 సార్లు భారత్, 11 సార్లు ఇంగ్లండ్ విజయం సాధించాయి.

– వన్డేల్లో 107 సార్లు పోటీపడ్డాయి. 58 సార్లు ఫలితం భారత్ పక్షాన నిలిచింది. 44 సార్లు ఇంగ్లండ్ విజయం. ఐదు మ్యాచ్లు డ్రా.

# భారత్ వన్డే చరిత్రలో రికార్డ్




- మహిళా క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం
- 304 పరుగుల తేడాతో ఐర్లాండ్ చిత్తు
- సెంచరీలతో చెలరేగిన ప్రతీక, స్మృతి మంధాన

ఐర్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌న.ం భారత మహిళా జట్టు క్లీన్ స్వీప్ చేసింది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టీమిండియా 304 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ రికార్డు స్థాయిలో 435 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 131 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ సాదా ఫోర్బ్స్ (31) టాప్ స్కోరర్, ఓల్లా (36) ఫర్వాలేదనిపించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ. తను కాన్వార్ 2. టిటాస్ సదు, సయాలి. మిన్ను ఒక్కో వికెట్ తీశారు. పరుగుటపరంగా భారత్ అత్యధిక తేడాతో విజయం సాధించిన మ్యాచ్ ఇదే. అంతకుముందు ఐర్లాండ్‌పైనే 2017లో 249 పరుగుల తేడాతో టీమ్ ఇండియా గెలిచింది. ఇప్పటికే సిరీస్‌ను కోల్పోయి కష్టాల్లో పడిన బర్లాండ్‌కు భారత్ కొండంత లక్ష్యం నిర్దేశించింది. 436 పరుగుల టార్గెట్‌ను ఛేదించాలంటే మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడాలి. కానీ, భారత బౌలర్ల దెబ్బకు స్వల్ప వ్యవధిలోనే ఐర్లాండ్ వికెట్లను కోల్పోయింది. కెప్టెన్ గాలీ లూయిస్ (1), కొల్టర్ (3) దారుణంగా విఫలమయ్యారు. మరో ఓపెనర్ సారా ఫోర్బ్స్ మాత్రం ఉన్నంతసేపు కాస్త నిలకడగా ఆడింది. ఓల్లా (36)తో కలిసి మూడో వికెట్‌కు 64 పరుగులు జోడించింది. మరోసారి భారత బౌలర్లు విజృంభించారు. ఓల్లాతో పాటు బారా డెలానీ (30), లేహ్ పాల్ (15), కెల్లీ (2) పెద్దగా ప్రభావం చూపించలేదు.

### స్మృతి ప్రతీక సెంచరీలు

టాస్ నెగ్గిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఓవర్ నుంచే ఓపెనర్లు స్మృతి మంధాన (135), కి రావల్ (151) దూకుడు ప్రదర్శించారు. తొలి వికెట్‌కు 233 పరుగులు జోడించారు. ఈ క్రమంలో వన్డేల్లో భారత్ తరఫున వేగవంతమైన (70 బంతుల్లో) సెంచరీ సాధించిన బ్యాటర్ స్మృతి నిలిచింది. మంధాన పెవిలియన్ చేరిన ప్పటికీ తర్వాత ఘోష్ (59) కలిసి ప్రతీకా స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. రా ఏదైనప్పటికీ తేబల్ (28), హర్లిన్ (15)తో కలిసి ప్రతీకా భారీగా పరుగులు రాబట్టింది. ఈ క్రమంలో కెరీర్లోనే తొలి సెంచరీని నమోదు చేసింది. దీంతో తొలిసారి టీమ్ ఇం డియా 400 ప్లస్ స్కోరును నమోదు చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓ 2. కెల్లీ..వేయా, చెండీ తలో వికెట్ తీశారు.

# నేను స్పందించను.. ఐసీసీ చూసుకుంటుంది

## తక్కువ మ్యాచ్‌లతో సఫారీ ఫైనల్‌పై... - జట్టు కెప్టెన్ టెంబా బవుమా



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ మూడో సీజన్ ఫైనల్‌కు తొలిసారి దక్షిణాఫ్రికా చేరుకుంది. జూన్‌లో లార్డ్స్ మైదానం వేదికగా ఆస్ట్రేలియాతో తలపడనుంది. తక్కువ మ్యాచ్‌లు ఆడిన సఫారీ జట్టు ఫైనల్‌కు రావడంపై పలువురు మాజీ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ మ్యాచ్‌లు ఆడినా సరే సౌతాఫ్రికాకు ఎలా అవకాశం ఇస్తారనేది వారి వాదన. మరోవైపు ఇంగ్లండ్ అత్యధికంగా 22 టెస్టులను ఆడగా.. దక్షిణాఫ్రికా మాత్రం 12 మ్యాచులను మాత్రమే ఆడటం గమనార్హం. ఇందులో ఎనిమిది గెలిచి అత్యధిక పర్సంటేజీతో ఫైనల్లో అడుగు పెట్టింది. ఇంగ్లండ్ మాత్రం 22 ఆడి 11 విజయాలు సాధించినా ఆరో స్థానానికే పరిమితం కావాల్సి వచ్చింది. ఇదే మాజీల అసం తృప్తికి కారణం. దీనిపై సఫారీ జట్టు కెప్టెన్ టెంబా బవుమా స్పందించాడు. ఐసీసీనే ఆ అసమానతలను తొలగించాల్సి ఉందని వ్యాఖ్యానించాడు. ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌తో ముచ్చటిస్తూ పలు విషయాలను వెల్లడించాడు. "మేం డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకున్నాం. జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషించడం సంతోషం. క్రీజ్లో చాలా చురుగ్గా కదులు తున్నా. మంచి ఫామ్‌లో ఉన్నా. సఫారీ జట్టును నడిపించడం పెద్ద బాధ్యతతో కూడుకు న్నదే. అభిమానులు మా నుంచి అత్యుత్తమ క్రికెట్ ఆశిస్తారు. మేం ఇప్పుడు అదే సాధించాం. ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకుంటే అంతకుమించిన అచీవ్మెంట్ మరొకటి ఉండదు. మేం ఫైనలు చేరుకోవడంపై బయట నుంచి చాలా వ్యాఖ్యలు విన్నా. కానీ, నేను వాటిపై స్పందించాలనుకోవడం లేదు. మేం ఇప్పుడు ఫైనల్ చేరాం. నా మీద ఉన్న బాధ్యత కూడా అదే. తుది పోరులో మేం గెలవాలి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫార్మాటైనా ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉందంటే అది కేవలం ఐసీసీ మాత్రమే. మేం కూడా అన్ని జట్లూ కనీసం మూడు టెస్టుల సిరీస్లను ఆడాలని కోరుకుంటున్నాం. భారత్‌తో మేం రెండు టెస్టుల సిరీస్‌ను మాత్రమే ఆడాం. దానిని 1–1తో సమం చేశాం. ఈ సీజన్లో లో ఇంగ్లండ్ 22టెస్టులు ఆడింది. మేం 12 మాత్రమే ఆడాం. దాదాపు మాకంటే 50 శాతం ఎక్కువగా ఆ జట్టు ఆడింది.ఇదే అసమానతలకు దారితీసింది. దీనిని సరి చేయాల్సిన బాధ్యత ఐసీసీ పైనే ఉంది" అని బవుమా వ్యాఖ్యానించాడు.

### ఆసీస్‌తో పోరుపై..

"ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటే కఠిన సవాల్ తప్పదు. అత్యుత్తమ ప్రదర్శన ఇస్తేనే విజయం సాధించగలం. ఆసీస్ ఫైనల్ ఆడేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఆ జట్టు బౌలింగ్ లైనప్ చాలా బలంగా ఉంటుంది. అనుభవమైన బౌలర్లు ఉండటం వారికి కలి సొచ్చే అంశం. ఆసీస్‌తో పోలిస్తే మా అనుభవం తక్కువే అయితే, మా దగ్గరా మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా మ్యాచ్‌ను మలుపు తిప్పగలిగే బౌలర్లు మా సొంతం. స్టీవ్ స్మిత్ – రబాడ, పాట్ కమిన్స్ – ఐదెన్ మార్క్రమ్ మధ్య మంచి పోరు ఉండటం ఖాయం. మాకు అత్యుత్తమ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ రూపంలో ఉన్నాడు. ఆసీస్‌పై మరింత ప్రభావం చూపిస్తాడని ఆశిస్తున్నా" అని బావుమా తెలిపాడు.

# నొవాక్ జకోవిచ్ అరుదైన ఘనత

- ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడో రౌండ్‌కు

- ఫెదరర్ ఆల్‌టైమ్ రికార్డు గల్లంతు

సెర్బియా ఆటగాడు నొవాక్ జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడోరౌండ్‌కు చేరుకున్నాడు. రెండో రౌండ్‌లో పోర్చుగల్ ఆటగాడు జైమీ ఫరియాపై 6–1, 6–7), 6–3, 6–2 తేడాతో ఒకోవిచ్ విజయం సాధించాడు. ఈ క్రమంలో ప్రొఫెషనల్ టెన్నిస్‌లో అద్భుతమైన ఘనత సాధించాడు. ఇప్పటివరకు టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ పేరిట ఉన్న అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రికార్డును జకోవిచ్ బద్దలుకొట్టాడు. ఫెదరర్ 429 ఆడగా.. కోవిచ్ 430 మ్యాచ్లు పూర్తి చేసుకున్నాడు. ఇప్పటివరకు జకోవిచ్ 24గ్రాండ్ స్లామ్లను సాధించాడు. ఇందులో 10 ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, 7 వింబుల్డెన్, 4 యూఎస్ పెన్లు ఉన్నాయి. టెన్నిస్ ఆడటాన్ని ప్రేమిస్తా. పోటీని మరింత ఆస్వాదిస్తా. ప్రతిసారీ వంద శాతం అత్యుత్తమ దర్శన ఇవ్వడానికే ప్రయత్నిస్తా. గత 20 ఏళ్లుగా గ్రాండ్ స్లామ్ ను గెలుచుకొనేందుకు కష్టపడ్డా. గెలిచినా..ఓడినా మనస్ఫూర్తిగా ఆడేందుకు ప్రయత్నించా. గ్రాండ్లమ్లను గెలవడం ఎప్పుడూ అద్భుతంగానే ఉంటుంది. టెన్నిసు ఆవే పిల్లర్లు. నేను తొలిసారి వింబుల్డెన్ ఫైనల్ మ్యాచ్ను రాసినట్లు గుర్తు. 'ఓపెన్ ఎరా' ప్రొఫెషనల్ టెన్నిస్ చరిత్రలో అత్యధిక గ్రాండ్లస్లామ్‌లను నెగ్గిన ప్లేయర్‌గా ఉండటం గర్వంగా ఉంది. ఇప్పుడు మరో అద్భుతమైన రికార్డును సాధించా" అని కోవిచ్ వెల్లడించాడు. కెరీర్లో 25వ గ్రాండ్‌స్లామ్‌పై కన్నేసిన జకోవిచ్ మూడో రౌండ్‌లో థామస్ వాల్లో తలపడనున్నాడు.


బ్లో అప్

# డాకు.. మేకింగ్ సూపర్బ్



సంక్రాంతి సందర్భంగా నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన విజువల్ వండర్ డాకు మహరాజ్ థియేటర్లలో సందడి చేస్తోంది. మొదటి రోజు నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న సినిమా కలెక్షన్ల పరంగా దుమ్ము దులుపుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించి మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు. బాలయ్య నటన, తమన్ బీజీఎం, కెమెరామెన్ విజువల్ వండర్స్ అద్భుతంగా ఉన్నాయంటూ ప్రేక్షకుల నుంచి రెస్పాన్స్ వస్తోంది.

# పెద్దోడు సినిమాపై చిన్నోడి రివ్యూ!

పెద్దోడు సినిమాపై చిన్నోడి రివ్యూ వచ్చేసింది. అర్థం కాలేదా.. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాలో పెద్దోడుగా విక్టరీ వెంకటేష్, చిన్నోడుగా సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి వీరిద్దరిని కలిపి ఏదైనా విషయం చెప్పాల్సి వస్తే.. అంతా పెద్దోడు, చిన్నోడు అనే సంభోదిస్తున్నారు. అందుకే అంది పెద్దోడి సినిమాపై చిన్నోడు రివ్యూ ఇచ్చాడని. విక్టరీ వెంకటేష్ ఈ సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో థియేటర్లలోకి వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా చూసిన చిన్నోడు మహేష్ బాబు.. సోషల్ మీడియా వేదికగా పెద్దోడి సినిమా ఎలా ఉందో చెబుతూ.. అందులో నటించిన వారందరికీ అభినందనలు తెలిపారు.






### మహేష్ మాటలో ఎలా ఉందంటే

"పండగకి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా చూసి ఎంతో ఎంజాయ్ చేశా ను. ఇది పర్ఫెక్ట్ పండగ సినిమా. విక్టరీ వెంకటేష్ గారు చాలా అద్భుతంగా నటించారు. వరుస బ్లాక్‌బస్టర్స్ ఇస్తున్న నా దర్శకుడు అనిల్ రావిపూడిని చూసి గర్వంగానూ, సంతోషంగానూ ఉంది. ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి వారి పాత్రలలో అద్భుతంగా చేశారు. బుల్లిరాజు అనే పిల్లాడు ఆద్యంతం నవ్వులు పూయించాడు. ఈ సినిమాకు పనిచేసిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణులందరికీ అభినందనలు" అని 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై మహేష్ బాబు స్పందించారు. చిన్నోడి స్పందనపై పెద్దోడి అభిమానులు స్పందిస్తూ.. సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది పెద్దోడి, చిన్నోడి బాండింగ్ అంటూ వారు కామెంట్స్ చేస్తున్నారు. విక్టరీ వెంకటేష్ సరసన ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కింది. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# పండుగ వేళా... మంచు టెన్షన్

దర్శక, నిర్మాత, నటుడు మంచు మోహన్‌బాబు తిరుపతి కాలేజ్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ హైదరాబాద్ నుంచి కుటుంబ సమేతంగా తిరుపతి చేరుకున్నారు. తర్వాత ఆయన మంచు యూనివ ర్శిటీకి వస్తాడన్న సమాచారంతో సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమయ్యా రు. కాలేజీ గేట్లు మూసి వేసి.. పరిసర ప్రాంతాలకు ఎవరినీ అనుమతించడం లేదు.మీడియాను సైతం అక్కడ నుంచి వెళ్లిపోవాలని భద్రతా సిబ్బంది హుకుం జారీ చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు కూడా కాలేజీ వద్దకు చేరు కున్నారు.

ఇప్పటికే కాలేజీ వద్ద మోహన్ బాబు, మంచు విష్ణు ఉన్నారు. దీంతో మనోజ్ రాకపై అలర్ట్ అయిన పోలీసు లు.. భద్రతా కట్టు దిట్టం చేశారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. కాగా మంచు ఫ్యామిలీలో ఇటీవల వరసగా కీలక పరిణామాలు చోటు చేసుకున్న విషయంతెలిసిందే. మోహన్ బాబు చిన్న కుమారుడు, హీరో మంచు మనోజ్ వ్యవహార శైలితో ఆ కుటుం బంలో వివాదాలు చోటు చేసుకున్నా యి. దీంతో మంచు మోహన్‌బాబు వర్సెస్ మంచు మనోజ్ అన్నట్లుగా పరిస్థితి మారింది.



# 'పుష్ప 3' అపడేట్

## సుకుమార్ పనిచేస్తున్నారు

సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అప్డేట్ ఇచ్చారు. 'పుష్ప 2' ఘన విజయం అందుకున్న సందర్భంగా పాల్గొన్న తాజా ఇంటర్వ్యూలో దాని సీక్వెల్ గురించి వెల్లడించారు. దర్శకుడు సుకుమార్ 'పుష్ప' పార్ట్ 3కి సంబంధించి నిరంతరం పని చేస్తున్నారని, ఆ స్టోరీపై రీ వర్క్ కూడా చేస్తున్నారని తెలిపారు. అంచనాలు ఉన్న నేపథ్యంలో 'పుష్ప 3' విషయంలో మీపై ఒత్తిడి ఉండనుందా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. "వృత్తి పరంగా నేనెప్పుడూ టెన్షన్ పడను.

ఒత్తిడి ఉంటే క్రియేటివిటీ ఉండదు. 'పుష్ప 2'కి ది బెస్ట్ ఇవ్వాలని నేను, సుకుమార్, పాటల రచయిత చంద్రబోస్ ముందు నుంచీ అనుకుని ఆ మేరకు పని చేశాం. సుకుమార్ మంచి స్క్రిప్ట్ రాశారు. అల్లు అర్జున్ అద్భుతంగా నటించారు. ఇతర నటులు, టెక్నీషియన్లు ఎంతో కష్టపడ్డారు. 'పుష్ప 1', పుష్ప 2'కి ఎలా పనిచేశామో 'పుష్ప 3'కి అదే స్థాయిలో కష్టపడతాం. సుకుమార్ విజన్, ఆయన స్టోరీలు మాకు స్ఫూర్తి" అని పేర్కొన్నారు. 'పుష్ప 2' కోసం క్రియేట్ చేసిన కొన్ని ట్యూన్స్ వినియోగించలేకపోయామని, వాటికి 'పుష్ప 3'లో అవకాశం ఉండొచ్చని తెలిపారు.

# అనుష్క 'ఘాటి'లో హీరో ఎవరంటే...

అనుష్క ఈ మధ్య లేడీ ఓరియంటెడ్ సినిమాలకే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నట్లుగా వార్తలు వచ్చిన నేపథ్యంలో.. ఆమె నుంచి వచ్చిన 'ఘాటి' చిత్ర అనౌన్స్‌మెంట్, ఆ తర్వా త వచ్చిన గ్లింప్స్ అది నిజమే అనేది తెలియజేశాయి. 'ఘాటి' సినిమాలో ఆమె ఓ పవర్ ఫుల్ రోల్‌లో నటించినట్లుగా గ్లింప్స్ క్లారిటీ ఇచ్చేసింది. క్వీన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్ర లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి'. ఇందులో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో కనిపించి అనుష్క అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. ఇప్పుడీ సినిమాలో హీరో కూడా ఉన్నాడని.. తెలుపుతూ.. అతని ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. 'ఘాటి' చిత్రంలో తమిళ స్టార్ విక్రమ్ ప్రభు దేశీ రాజు అనే లీడ్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నట్లుగా తెలుపుతూ.. ఆయనకు పుట్టినరోజును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ అతని ఫస్ట్ లుక్, పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ అతన్ని ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేయగా, గ్లింప్స్ అతని రోల్‌ని మరింత పవర్ ఫుల్‌గా రివీల్ చేసింది. ఈ గ్లింప్స్‌ని దట్టమైన అడ వులు, కఠినమైన ఘాట్ ప్రాంతాల గుండా పోలీసులు విక్రమ్‌ను వెంబడిస్తున్నట్లు రివీల్ చేశారు. అతను గూండాలతో ఇంటెన్స్ యాక్షన్ సీన్ ప్యాక్డ్‌గా ఉండగా.. చివరిలో విక్ర మ్, అనుష్క తమ బైక్‌లను పక్కపక్కనే నడుపుతూ, ఒకరినొకరు చూసి నవ్వుతూ, వారి పాత్రల మధ్య పవర్ ఫుల్ కెమిస్ట్రీని సూచిస్తూ లైటర్ రొమాంటిక్ టచ్‌తో గ్లింప్స్ ముగిం చారు. ఈ గ్లింప్స్ హై-ఆక్టేన్ యాక్షన్‌ను ప్రామిస్ చేయడమే కాకుండా, ఒక అద్భుతమైన ప్రేమకథని కూడా చూపుతోంది. ఇంతకు ముందు వచ్చిన అనుష్క రోల్‌కి సంబంధించిన గ్లింప్స్, ఇప్పుడు వచ్చిన విక్రమ్ ప్రభు గ్లింప్స్ రెండూ కూడా సినిమాపై భారీగా అంచ నాలను పెంచేలా ఉన్నాయి.

